ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం

Regd: A-394.

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోష్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4-00
100 అం. 12 నెలలు	,,	3-00
కంపెనీలు, పెండరు, కొరు వోటిమలు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 2 సంచిక: 158 ★ సికిందరాబాద్, 22 3-1962 గురువారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

ఏప్రిల్‌లో ఇండియా రావటానికి నేపాల్ రాజు అంగీకారం

పత్రికావిలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ వెల్లడి

సరిహద్దు సమస్యపై పరిష్కార తీర్పుకోరే అవకాశం పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21

ఇండియా రావడానికి నేపాల్ రాజు మహేంద్ర అంగీకరించారని, ఏప్రిల్ మొదటివారంలో లేనిపక్షంలో చివరివారంలో కార్యక్రమం నిర్ణయించవలసిరదిగా సూచించారని ప్రధానినెహ్రూ నేడిక్కడ పత్రికావిలేకరులగోష్ఠిలో వెల్లడించారు.

ఇదొక్క కొత్తవార్త తప్ప అనేక మంది విలేకరులు పాల్గొన్న ఈ పత్రికా గోష్ఠిలో ప్రధాని నెహ్రూ నిరాయుధీకరణ, చైనాతో సరిహద్దు వివాదం, ఎన్నికల ఫలితాలగురించి చెప్పిన విషయాలు ఇదివరకు తెలిసినవే. నేటి విలేకరుల గోష్ఠికి కెన్నెడి సతి వెంట ఈ దేశంలో పర్యటించటానికి వచ్చిన అమెరికన్ విలేకరులంతా పాల్గొనటమేగాక, ఇంకొక విశేషమేమిటంటే తొలిసారిగా ఈ విలేకరులగోష్ఠి కార్యక్రమాన్ని టెలివిజన్‌లో ప్రసారం చేశారు.

చైనాతో వివాదంపై పరిష్కార తీర్పు

చైనా, ఇండియా సరిహద్దు విషయంపై రాయబారులు అధికారులు నమర్పించిన వివేదికను ఆధారంగా చేసుకొని జరగవలసినదే నని ప్రధాని అన్నారు. ఈ వివాద పరిష్కారానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచించినట్టు పరిష్కార నియామకం ఒకమార్గమన్న విషయాన్ని మాత్రంప్రాయంగా తాము త్రోసివేయనప్పటికీ ఇది కేవల మాత్ర సంబంధమయిన విషయమేతప్ప తమకు పరిష్కార నియామకాన్ని గురించి మూడవ వ్యక్తివద్దనుంచి సూచన రావటంకానీ, అటువంటి ఆలోచన తమకు కలగటంకానీ, అసలు ఎక్కడా దాని ప్రస్తావన రావటంకానీ జరగ లేదని అన్నారు.

నిరాయుధీకరణ చర్చల ప్రగతి అసంతృప్తికరం

జెనీవాలోసమావేశంజరుపుతున్న 17 రాజ్యాలలోనినిరాయుధీకరణ మహాసభ చెప్పుకోతగిన అభివృద్ధి నేమి సాధించక పోయినప్పటికీ వివిధదేశాల ప్రతినిధులలో ఏదోకొంత సేదామన్న ఆదుర్దా కానవస్తున్నదని ప్రధానిఅన్నారు.

జనరల్ ఎన్నికలు

దేశంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన జాతీయ (దేశీయాంగ విదేశాంగ) విధానాలను ప్రజలు ఆమోదించారనటానికివిష్పష్ట నిదర్శనమనిప్రధాని అన్నారు. స్వతంత్రపార్టీ ఇత్యాది అభివృద్ధి నిరోధక మితవాద పక్షాలే అభివృద్ధికి పెద్దప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయని, ఆపక్షాలు బలపడటముంటే మళ్ళీ ప్రాచీనకాలానికి ప్యూడలిజం ఆదిగాగల వ్యవస్థకు కాలానికి తిరిగివెళ్లటమే అవుతుందిగనుక అంతకంటేఘోరం ఇంకొకటి ఉండదని ఆయన అన్నారు. కొన్నిప్రాంతాలలో ప్రత్యేకించి హిందీ ప్రాంతంలో స్వతంత్రపార్టీ అభ్యర్థులు గెలిచారంటే ప్రజలు ఆపార్టీ ఆశయాలను విధానాలను బలపరుస్తున్నారని అర్థం కాదని- ఎందుకంటే స్వతంత్రపార్టీ దానిదీన్ని వ్యతిరేకించటంతప్ప తమ స్వంతకార్యక్రమం అనేదేది ఓటర్లకు అందజేయలేదుగనుక- ఆ విషయాలు ఆయావ్యక్తుల వ్యక్తిగత విషయాలేనని ప్రధాని ప్రకటించారు.

కేంద్ర మంత్రివర్గనిర్మాణం

నూతన మంత్రివర్గాన్ని నిర్మించేటప్పుడు ఆ మంత్రివర్గం నిర్వహించవలసిన విస్తృత బాధ్యతలను, అన్ని రాష్ట్రాలకూ న్యాయంగా ప్రాతినిధ్యం లభించాలన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవలసిఉంటుందని ప్రధాని తెలిపారు. మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ఇతరప్రశ్నలకు సమాధాన మివ్వకుండా ప్రధాని తప్పుకున్నారు. అయితే మంత్రివర్గంలో రాజ్యసభ, లోకసభ, ఉభయ సభల సభ్యులకు స్థానం ఉండగలదని మాత్రం అన్నారు.

విస్తృతమంత్రివర్గాలపట్ల వ్యతిరేకత

కొన్నిరాష్ట్రాలలో అనేకమందిసభ్యులతో మంత్రివర్గాలను ఏర్పాటు చేస్తుండటం పట్ల ప్రధాని తన అయిష్టతను వెల్లడించారు. మంత్రివర్గాల నిర్మాణాన్ని గురించి వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు తమతో స్థూలమయినసిద్ధాంతాలగురించి చర్చించారేతప్ప వ్యక్తుల పేర్లనుగురించి చర్చించ లేదని వెల్లడించారు. విస్తృత ప్రాతిపదికపై మంత్రివర్గాలనువర్ధరచాలంటే దాని అర్థం పార్టీలోని వేర్వేరు గ్రూపులన్నిటికీ ప్రాతినిధ్యం ఇవ్వాలనే అర్థ మేతప్ప లెక్కలేనంతమంది మంత్రులను వేసుకోవటం కాదన్నారు ప్రధాని.

పాకిస్తాన్‌లో విచ్చలవిడిగా అరెస్టులు

అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆందోళన

అక్యరాజ్యసమితి, మార్చి 20

పౌర పరిపాలన, "మేలుకరపు ప్రజాస్వామ్యాన్ని" ప్రతిష్ఠాపన చేయగలమనీ, కాగ్ధాలుచేసిన పాకిస్తాన్ సైనిక నియంతృత్వ పాలనలో ఇటీవల ఒక మాజీ ముఖ్యమంత్రితో సహా పలువురి అరెస్టు జరిగినట్టు మానవహక్కుల అంతర్జాతీయ సంఘపు నివేదికలో పేర్కొన్నది.

ఢాకా అల్లర్లకు కమ్యూనిస్టుల ప్రేరణ

పాకిస్థాన్ ప్రభుత్వం ఆరోపణ

రావల్పిండి, మార్చి 20

భాషాపరమైన అశాంతిసందర్భంగా తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన విద్యార్థుల పూరే సభలు, కొట్లాటలకు ఇతరదేశాల ప్రభావాలు లోనైనవారు కమ్యూనిస్టు బాధ్యులని జాతీయ పునరోద్ధరణ, సమాచారశాఖ కార్యదర్శి హోశీంరజా అన్నారు.

తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ మా. కొంతకాలం గవర్నర్‌రుగాను శ్రీ రజా పనిచేశారు. విదేశీయుల ప్రభావం ఎక్కడ్నించిఅన్నది వివరంగా తాను తెలుపలేదు.

దేశంలో జరిగిన కలత నివేదికలోని ఉద్యోగ హోదాలో వున్నవారు కమ్యూనిస్టులను. యీవిధంగాఅవడం ఇదే మొదటిసారి.

ఈ అశాంతి పాకిస్తాన్‌కి ఒక పెద్ద పొంచివున్న ప్రమాదమని, ఢాకాలో యింకోటివుందని ప్రకటనలో పేర్కొనబడింది.

ఈవిషయంలో తగు దర్యాప్తులు జరుగుతున్నాయని పాకిస్తాన్ హోం మంత్రి ఖాన్ బహదూర్ అస్సేన్ తెలియజేశారు.

బెన్ బెడ్డాకు కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవరెడ్డి సందేశం

న్యూఢిల్లీ, మార్చి 20

అల్జీరియా ప్రెస్ దేశాలు మధ్య యుద్ధ విరమణ ఒడంబడిక జరిగినందుకు, అఖిల భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అల్జీరియా జాతీయ ప్రభుత్వ తాత్కాలిక ప్రధాని బెన్ బెడ్డా కొక అభినందన సందేశం పంపించారు.

ఉభయ దేశాల మధ్య శాంతి, స్నేహాలు పెంపొందుతాయనిమేమువిశ్వసిస్తున్నామనిమనిమలోసందేశంలో దేశాలలో పేర్కొన్నారు.

వడ్డీ కాసులవాడు

(ఆంధ్రభూమి విలేకరి)

తిరుపతి మార్చి 21

వసూలుకాని మొండి బాకీ బావతు ప్రోనోటును వడ్డీతోసహా వసూలు చేసుకొన్న సంఘటన ఇక్కడ తెలియవచ్చినది.

కోట పిచ్చయ్య అనే అతను బాను కోటమ్మ అనే ఆమెకు 2,019 రూపాయలకు ఒక ప్రోనోట్ వ్రాసిఇచ్చాడు. ఆ బాకీ తీర్చనందున ఆ ప్రోనోట్‌ను కోటమ్మ తిరుపతి వెంకటరమణుని

గుజరాత్ బడ్జెట్‌లో 95 లక్షల లోటు

అహమదాబాద్ మార్చి 21

గుజరాత్ రాష్ట్రపు 1962-63 లోటుబడ్జెట్‌లో 95 లక్షల రూపాయల డెఫిసిట్ చూపించబడింది. కొత్తపన్నుల ప్రతిపాదనలేమీ లేవు.

'హుండీ'లో వేసినదట.

హుండీతెరచి చూచినప్పుడు ప్రోనోట్ బయటపడింది. దేవస్థానం అధికారులు బాకీదారును పిలిపించిఅడగగా ఆయన వెయ్యి రూపాయలు ఇవ్వటానికి అంగీకరించినట్టు తెలుస్తున్నది.

అఫ్‌గనిస్థాన్ కళాకారులు హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్, మార్చి 20

అఫ్‌గనిస్థాన్ నుంచి 9 మంది గల సంగీత కళాకారుల బృందం హైదరాబాద్ వస్తున్నారు.

ఈ నెల 26, 27 తేదీలలో వారు గాంధిభవన్‌లో ప్రదర్శన లిస్తారు.

జాక్వీలన్ భారత పర్యటన సమాప్తి

ఢిల్లీనుంచి లాహోర్ ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 21

భారతదేశంలో 9 రోజుల పర్యటన ముగించుకొని శ్రీమతి జాక్వీలన్ కెన్నెడీ నేటి మధ్యాహ్నం లాహోర్ ప్రయాణమై వెళ్లారు.

పాలం విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ ప్రభృతులు ఆమెకు ఘనమైన వీడ్కోలు నిచ్చారు.

"స్వేచ్ఛా ప్రపంచం" అన్నపదం అర్థరహితం

న్యూఢిల్లీ మార్చ 21

స్వేచ్ఛా ప్రపంచం (ఫ్రీవరల్డ్) అన్న పదాన్ని నేడు అవహేళన చేశారు. ఈ ప్రపంచంలో అనే నిర్వచనాలకు సరియైనవిగా లెవని ప్రధాని అన్నారు.

శ్రీమతికెన్నెడీ పర్యటన సందర్భంగ పాకిస్తాన్ వెళ్లతలచిన నలుగురు భారతీయప్రెస్ ఫొటోగ్రాఫర్లకు ఇచ్చిన విసాల నురద్దు చేసిన వార్తను గురించి ప్రవినవ సందర్భంలో ప్రధాని పైవిధంగఅనారు.

'నెహ్రూ: సమధానంచెప్పటానికి నెనెవరిని ? అవినయం. పాకిస్తాన్ వారినడగాలి

(విలేకరి: పాకిస్తాన్‌ను స్వేచ్ఛా ప్రపంచంలోసభ్యత్వంకలిగిన దేశమనిఅంటారు)

శ్రీనెహ్రూ: ఈ ప్రపంచంలో అనెవ్ నిర్వచనాలకు అర్థంలేకుండా ఉన్నది.

పాకిస్తాన్‌లో భారత ప్రెస్ ఫొటోగ్రాఫర్ల విసాలు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 21

అమెరికా అధ్యక్షుని సతీమణి జాక్వెలన్ పర్యటన సందర్భంలో ఇక్కడికి రాదలచిన నలుగురు భారతీయ ప్రెస్ ఫోటోగ్రాఫర్లకు ఇచ్చిన విసాలను పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న రద్దుచేసింది.

వనపర్తిలో బస్సుల రాకపోకలు ఆలస్యం

వనపర్తి, మార్చి 20

వనపర్తిలోని ఆర్. టి. సి. బస్సుల రాకపోకల ఆలస్యాన్ని గూర్చి ఎన్నో మహజర్లు పెట్టుకున్నా లాభం కనపట్టం లేదు. బస్సులు ఆలస్యంగా రాసడంవల్ల రైళ్ళు తప్పిపోయి. ప్రయాణాలకు చాలా అసౌకర్యాల్ని కలిగిస్తున్నాయి.

ఒక్కబస్సుకూడా సకాలంలో రాదు. చాలా పాతవి అవడంవలన తరుచూ మరామ్మత్తులు వస్తుండడంవలన యీవిధంగా జరుగుతోందని తెలుస్తోంది.

శ్రీమతి కెన్నెడీ ఢిల్లీకి పునరాగమనం

న్యూఢిల్లీ, మార్చి 20

అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడి సతీమణి, శ్రీమతి జాక్వీలైన్ కెన్నెడి 6 రోజులపాటు ఉత్తరదేశ పర్యటనను ముగించుకొని నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు రేపు మధ్యాహ్నం ఆమె ఇక్కడినుంచి లాహోర్‌కు బయలుదేరి వెళతారు.

కంట్రాక్టర్ ఆరోగ్యం

పరిస్థితి మెరుగయినట్టు డాక్టర్ల ప్రకటన

బ్రిడ్జ్ టౌన్, బార్బడోస్, మార్చి 21

ఇండియా జట్టు కాప్టన్ నారీ కంట్రాక్టర్‌కు రెండుసార్లు అపరేషన్లు చేసిన ఫలితంగా సుఖంగా నిద్రించినట్టు ఆస్పత్రి అధికారులు నేడు తెలిపారు.

గత శనివారం జాట్ చేస్తుండగా జాక్ ఫెడాస్ ఫాస్ట్ బౌలర్ కాన్లెస్ గ్రిఫిత్ విసరిన బంతి కంట్రాక్టర్ తలపై బలంగా తగిలింది. పుర్రెలో రక్తం గడ్డకట్టినందున స్థానిక వైద్యుడు నిన్న వేకువజామున అపరేషన్ చేశాడు స్థానిక వైద్యునికి సలహా నివ్వడానికి ట్రినిడాడ్‌నుంచి మెదడు అపరేషన్ ప్రవీణుడు డాక్టర్ శామ్యూల్ గొరాలి వచ్చారు. ఆ పిదప రెండవ సారిగా ఆపరేషన్ జరిగింది. అది విజయవంత మయినట్టు వారు తెలిపారు.

భారత జట్టు మేనేజర్ శ్రీ గులాం అహమ్మద్ కంట్రాక్టర్ వెంటనే ఉంటున్నారు. కంట్రాక్టర్ త్వరలోనే కోలుకోగలరని శాను ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కంట్రాక్టర్ యిక ఆటలో పాల్గొంటారా అన్న ప్రశ్నకు శ్రీ గులాం అహమద్ సమాధానమిస్తూ. నేనేమి చెప్పజాలను. బహుశా ఈ పర్యటనకు సంబంధించి ఆటలో పాల్గొని లేక పోవచ్చు" అని అన్నారు.

ప్లాస్టిక్ గొట్టాలు

లండన్, మార్చి 20

పెద్దపెద్ద భవనాల నుంచి మురికినీటిని అవతలికి పంపించడానికి ఉపయోగపడే ప్లాస్టిక్ గొట్టాలను బ్రిటన్‌లో ఒక సంస్థ తయారుచేసింది. కామన్వెల్త్ దేశాలలో ఇటువంటి గొట్టాలను తయారు చేసిన మొదటిసంస్థ అదేనట.

కేంద్ర వ్యవస్థాపక హిందీ ప్రచార సభ

జోగిపేట, మార్చి 20

హిందీ ప్రచార సభ కేంద్ర వ్యవస్థాపక నిర్వాహకులు శ్రీ బి. నాగభూషణం చెట్టి ఏర్పాటు చేసిన సభలో శ్రీ ఎస్. లక్ష్మారెడ్డిచే పరీక్షలలో వుత్తీర్ణులయిన వారికి సర్టిఫికెట్లు యివ్వబడ్డాయి.

శ్రీయుతులు సి. వెంకటేశం, ప్రకాశ్ కుమార్, కె.ఎల్. నరసింహం మున్నగు వారు హిందీ ప్రాముఖ్యతమ గురించి మాట్లాడారు.

శ్రీ బలభీమారావు అభివందనముతో సభ ముగిసింది.

మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. గోపాల కృష్ణారావు అధ్యక్షత వహించారు.

ఆదివాసులకు "మారకపు విక్రయశాలలు"

రాయ్‌పూర్, మార్చి 20

ఆదివాసులకు సౌకర్యార్థమై డబ్బుతోగాని, లేక, వస్తువులతోగాని కొనుక్కునేందుకు వీలుగా మారకపు విక్రయశాలలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించాలని అనుకుంటోంది.

బస్తార్ జిల్లాలో ఆదివాసులు గల అబుజామర్హ్‌లో యిటివంటి విక్రయశాలలు పెడతామని వెనుకబడిన జాతుల రాష్ట్ర మంత్రి శ్రీ రాజా నరేశ్చంద్ర సింగు పత్రికలవారికి తెలియ జేసారు.

ఆదివాసులు పండిస్తున్న వస్తువులను యిచ్చి, కూరలు, పువ్వు మున్న గు పాటిని వాటి తీసుకోవచ్చు. నష్టతో పైవాసారే, అటువంటి శాలలు నడపాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి ఫిబ్రవరి నెలలో 24,547 మంది చదువరులు వచ్చారు వారికి 9,791 గ్రంథాలను జారీచేశారు. శాఖల విభాగంలో పాఠకులు 2,081 కాగా వారికి 2,510 పుస్తకాలను ఇచ్చారు.

ఇప్పుడు అవసరం లేదు

పీదవారు, మధ్యతరగతికి చెందిన వారు తమ కండ్లను పరీక్ష చేయించుకోడానికి హాస్పిటల్ వద్ద క్యూలలో నిలబడవలసినఅవసరం ఇప్పుడు లేదు దస్తూర్ అండ్ సన్స్, 87 బి. పరోజినీదేవిరోడ్ శాక్‌మహల్ హోటల్ ప్రక్కన, సికిందరాబాదు వారేత్ర వైద్యునిచే దృష్టిని ఉచితంగాపరీక్ష చేయించుకుని స్వల్పఖర్చులోనే నవీనమైన కండ్లజోళ్ళను తీసుకొనవలసినవారిచేతలు: ఉ. 10 2 గంటలవరకు. 5 గంటలనుండి రాత్రి 8 వరకు. టెలిఫోన్:72818

నగరంలో నేడు

లక్ష్మీపురం (ఎర్రమంజిల్ కాలని)లో రాత్రి 8-30 నుంచి 10 గంటలవరకు సంస్కృత మహాభారత పఠనం, ఉపన్యాసకులు శ్రీ చల్లా సుబ్రహ్మణ్య శాస్త్రి గారు.

నగరంలో పడగళ్ళ వాన

హైదరాబాదు, మార్చి 21

నగరంలో నేటి మధ్యాహ్నం గాలి దుమారం వీచిన ఫలితంగా హుళాళి పేడుకలు జరుపుకొంటున్న ప్రజలు ఇళ్ళలో తలదాచు కోవలసి వచ్చింది.

పెకుగాలివెంట పెద్ద పడగళ్ళతో వానజల్లులు ప్రారంభమైనాయి. వర్షానికి ముందు 38.6 డిగ్రీలున్న ఉష్ణోగ్రత యాభై నిముషాలలోగా 17.9 డిగ్రీలకు తగ్గిపోయింది.

స్థానిక వాతావరణ కేంద్రం వారి లెక్కల ప్రకారం ఇంటనగరాలలో నేడు 38.6 మిల్లిమీటర్ల వర్షం పడింది,

గత వారం రోజులుగా ఉష్ణతావంతో బాధపడిన ఇంట నగరాల ప్రజలకు నేటి వర్షం మూలంగా వాతావరణంలో వచ్చిన మార్పు హాయి గొల్పింది.

శ్రీ నరసింహన్ కొలంబోరాక

కొలంబో, మార్చి 21

ఐక్యరాజ్యసమితి ఉప కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహా అనియా. దూర ప్రాచ్యదేశాల పర్యటన సందర్భంగా నిన్న ఇక్కడికి వచ్చారు.

తప్పిపోయిన భారత సైనికాధికారి

ఇంతవరకు జాడతెలియనిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 21

కాంగోలో ఐక్యరాజ్యసమితి సైన్యంలోపనిచేస్తు తప్పిపోయిన భారతీయ సైనికాధికారి జాడ ఇంతవరకు తెలియ లేదని లోకసభలో రక్షణశాఖ ఉపమంత్రి నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో తెలియపరచారు.

టాయిలెట్ సబ్బులకు మహారాణి వంటిది.....

మలబార్ గ్లోరి టాయిలెట్ సోప్

మీ చర్మాన్ను పెంపొందించి సౌందర్యవంతులుగా చేయడానికి అత్యావసరమైన మృదువైన. స్వచ్ఛమైన సుగంధ, మనోహర సువాసన ఇతరసౌందర్యపోషక పదార్థాలు "గ్లోరి"లో ఉన్నాయి.నేడే ఒక సబ్బును కొనండి.

గ్లోరి మీ చర్మాన్ని వాస్తవికంగా శోభాయమానంగా చేస్తుంది.

పెటిటబుల్ సోప్ వర్క్స్ వాలిటిట్

ఆంధ్ర ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్

ఓమ్ ఏజన్సీస్ 44 మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్

ఇటీవల మద్రాస్‌లో ఏర్పాటైన రెండవ జాతీయ వ్యవసాయిక ప్రదర్శనంలో ప్రథమబహుమతి ఆంధ్రప్రదేశ్‌కు లభించింది. మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ బహుమతిని ప్రదానం చేసినప్పటి దృశ్యం

ఇండియా, రష్యాల స్నేహసంబంధాలు

డాక్టర్ బాలిగా వివరణ

మాస్కో, మార్చి 20

భారత, సోవియట్ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందింప జేయటానికి అన్ని విధాల తోడ్పడి వాటి మధ్య మైత్రిని, పరస్పర అవగాహనా చేకూర్చుటమే భారత సోవియట్ సాంస్కృతిక సంఘం యొక్క ఆశయం.

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు ఆ సంఘ దేశీయ వార్షికోత్సవం సందర్భంగా "ప్రవ్దా" లోవ్రాస్తూ తెలియజేశారు భారత సోవియట్ సాంస్కృతిక సంఘానికి రాజకీయాలతో సంబంధంలేదని ఆయన అన్నారు. భారత సోవియట్ ప్రభుత్వాలు ఇటీవల ఒక సాంస్కృతిక ఒడంబడికను చేసుకొనటం మాకు ఆనందదాయకమైన విషయం అది మా కార్యక్రమాన్నే పోలి ఉన్నది.

భారత, సోవియట్ ప్రభుత్వ నాయకులు ఒకని దేశంలో మరొకరు పర్యటించిన విషయాన్ని గుర్తుకు తెచ్చి, ఆపర్యటనలు ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు మరింతగా పెంపొందటానికి తోడ్పడ్డాయని డాక్టర్ బాలిగా వివరించారు ఆ పర్యటనలు సాంకేతిక, ఆర్థిక సహకారానికి దారి తీసాయి.

బిలాయ్ ఉక్కు యంత్రాగారం, అంక్లేశ్వర్ నూనె గనులు, సూరత్ ఘడ్ ప్రభుత్వ వ్యవసాయి క్షేత్రం అలా వెలిసిన వేననికూడా ఆయన వ్రాసారు.

పంచాంగం

గురువారం

22-3-1962

శ్రీ ప్లవనామసంవత్సర ఫాల్గుణ బహుళ పాడ్యమి వగలు 8-46 వరకూ. మూల రాత్రి 10-27 వరకూ శేషవర్జ్యం ఉదయం 6-50 వరకు. శూన్యతిథి.

వ్యాపారస్తులకు :- వెండిబంగారాలు నిలకడ ప్రత్తి నూలు తేజి. నూనె దినుసులు తేజి. పసుపు తేజి. ధాన్యాలు అవరాలు నిలకడ.

రైతులకు :- ఉదయం పనులకు మంచిదికాదు. సాయంత్రం పశువులు, ధాన్యము కొనుటకు మంచిది.

మంచిరెడ్లు :- ప్రయాణాలకు, అధికారుల దర్శనముకు. గవర్నమెంటు పనులుపూర్తి చేయుటకు, స్థిరాస్తిలావాదేవీలకు, డబ్బు ఇచ్చిపుచ్చుకోడాలకు, నూతన ఉద్యోగములో చేరుటకు, శుభకార్యాలకు, లైక్యులేషన్ కుమంచిది.

అదృష్టసంఖ్యలు :- 2-3-0.

ఆంధ్రభూమి

గురువారం, మార్చి 22, 1962

గవర్నరు ప్రసంగం

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరుగారు ప్రసంగించడం, ప్రసంగంలో సూచనప్రాయంగా ప్రభుత్వపు రాబోవు పాలసీ విధానాల ప్రసక్తి ఉంటుందని సభ్యులు ఆశించడం, తదుపరి వేర్వేరుగా అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ గవర్నరుగారికి ధన్యవాదాలర్పిస్తూ తీర్మానాలు, ప్రతిపక్షాల వారి సవరణ ప్రతిపాదనలు— యివన్నీ తూ. చా. తప్పకుండా అనుసరించవలసిన లాంఛనాలు.

మంగళవారంనాటి సంయుక్త సమావేశంలోని గవర్నరుగారి ప్రసంగంలో పాలసీ సూచనల కోసంగాని, మాతనత్వంకోసంగాని, ప్రభుత్వ పరంగానైనా విస్పష్టికా సింహావలోకనం కోసం గాని, అన్వేషించడం వృథాశ్రమ. పరిపాలనకు చెందిన ఆయా అంశాలను స్థూలంగా ప్రస్తావించి, విద్య, వైద్యం, ప్రణాళికలు, నీటివనరులు— అన్నిరంగాలలోనూ ప్రభుత్వ వత్నకాలు అభివృద్ధిని సాధిస్తున్నవని తాము సంతృప్తిపడి, ఆ సంతృప్తినే అధికారికంగా వెల్లడిచేయడం జరిగింది.

మనోగతభావాలను, ఆలోచనలను యితరులకు వ్యక్తం చేయడానికి సాధనం భాష అని వైజ్ఞానికులు అంటారు. కాని, నాగరికత ప్రబలినకొద్దీ భాషా ప్రయోజనాలు పెరిగిపోయాయి. రానురాను భాషాప్రయోగం సాంకేతికం అయిపోయింది. ప్రభుత్వభాష అంటూ ఒక ప్రత్యేక ప్రయోగం ఉంది. ఆ భాష వింటూంటే ప్రభుత్వం అన్నీ చెపుతున్నట్లే మనకు భ్రాంతి కలుగుతుందిగాని, తీరా చూస్తే ఏమీ చెప్పదు.

ఇంకొక పద్ధతి కూడా భాషలో ఉంది. భాషాప్రయోగంతో గారడీచేసి అరసత్యాన్ని పూర్తి సత్యంగా తోపించ చేయవచ్చు. ఏదైనా ఒక పరిస్థితిని మనకు అనుకూలంగా చిత్రించి అది నిజం కాకపోయినా ప్రజలను ఉక్కిరిబిక్కిరిచేసి వాళ్ళ ఆలోచనలనే సంభింప చేయవచ్చు. మొన్న లోక్‌సభలో శ్రీనెహ్రూ ఒక సత్యాన్ని గట్టిగా తేల్చిపారేశారు. ఇప్పుడు భారతీయుల జీవన పరిస్థితి అన్ని విధాల హాయిగా ఉందట. వెనుకటికంటె మంచిభోజనం చేస్తున్నారట. మంచిబట్టలు వేసుకుంటున్నారట వాళ్ళ మొహాలలో వెనుకటి దైన్యం తొలగిపోయి ఉత్సాహంగా ఉన్నారట. ఇటీవలి ఎన్నికల పర్యటనలో ప్రజాసమూహాలను కళ్ళారా చూసిన పిమ్మటనే రాను ఆసంగతి చెప్తున్నానన్నారు.

అంతకు రెండు రోజుల క్రితమే శ్రీమతి జాక్విలీన్ కెన్నెడీ రాజస్థాన్‌లోని కొన్ని గ్రామాలలో ప్రజలను చూసి చాలా జాలిపడ్డారు. అంతటి కటికి దారిద్ర్యం ప్రపంచంలో యిక ఏదేశంలోనూ లేదన్నారు శ్రీమతి కెన్నెడీ చూసినది కటికి దారిద్ర్యం శ్రీ నెహ్రూ చూసినది పనస ఉపనప్రమాణం పెరుగుటల

ఆంధ్రరాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదని గవర్నరుగారు అన్నారు. నదీజలాలవివాదం సంతృప్తికరంగా పరిష్కారమగుగాక అని ఆశించారు. గవర్నరుగారి ప్రసంగంలో అది లేదనీ యిది లేదనీ ప్రతిపక్షసభ్యులు విమర్శించారు. నవ్యత్వం లేదన్నారు. ప్రభుత్వపు పాలసీ ఏదీచెప్పక నిరాశాకరంగా ఉందన్నారు.

రాష్ట్రంలోని వాస్తవిక పరిస్థితులను గురించి ఒక్కముక్క లేదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నాగిరెడ్డి అన్నారు. అక్కడే వస్తోంది చిక్కు. వాస్తవికత అంటే ఏమిటి?—అనే అంశం మీద గవర్నరుగారికీ, నాగిరెడ్డి గారికీ భిన్నాభిప్రాయాలుండడం తప్పదు. నెహ్రూ జాక్విలీన్ కెన్నెడీ ఉభయులూ కళ్ళారా చూసినదే అంత భిన్నంగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వపు చూపు కమ్యూనిస్టు నాయకుని కెలా వస్తుంది?

పాలసీప్రకటనలంటే ఒకటి అంగీకరించాలి. కొత్త మంత్రివర్గం మొన్ననే అధికారంలోకి వచ్చింది. ఇంకా కుదట పడలేదు. ఏ సమస్యపైనా బహుశా యింకా ఒక పాలసీని రూపొందించుకోలేదు. అందుకే గవర్నరుగారి ప్రసంగం అలా అంటీముట్టనట్లుగా ఉంది. ఐతే నదీజలాల విషయంలో నైనా మన న్యాయమైన హక్కులకోసం ప్రభుత్వం గట్టిపట్టు పడుతుందనే హామీ కూడా లేకపోవడం నిజంగా శోచనీయం

సామాన్యుడి నిత్యజీవితంలోని బరువులగ్గించే ప్రసక్తి యేదీ లేకపోగా, పదిహేడు కోట్ల రూపాయల అదనపు పన్నులు త్వరలో రాష్ట్రప్రజల మీద పడనున్నవనే సూచన మాత్రం లీలగా గవర్నరుగారి ప్రసంగంలో ఉంది.

మూలిగే నక్కమీద తాటిపండు.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు దుర్భరంగా పెరిగిపోతున్నాయని సామాన్యులు. ముఖ్యంగా మధ్యతరగతివారు ఎంత ఘోషపెడుతున్నా చెవిటివాని ముందు శంఖంవలె కాంగ్రెస్ ప్రభుత్వాల ముందు నాయకుల ముందు వృథా అవుతున్నది. వారిలో అత్యధికులు అక్షరలక్షలు ఖర్చుపెటి ఎన్నికలలో పాల్గొని విజయం పొందినవారు గనక ఉపన్యాసాలలోతప్ప అనుభవంలో వాళ్ళకి మధ్యతరగతి ప్రజల— ముఖ్యంగా వేతనాలమీద బతికే వాళ్ళ - కష్టాలు తెలియవు

నేటి అసెంబ్లీలో 125 మంది (సుమారు) ప్రతిపక్ష సభ్యులున్నారు. వారైనా సమస్యను తీవ్రంగా తీసుకుని, నిత్యజీవితావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచవలసిన ఆవశ్యకతను ప్రభుత్వపు హృదయానికి నాటేటట్టు దాన్ని ఆందోళన చేసి, మధ్యతరగతి ప్రజల కృతజ్ఞతకు పాత్రులయితే మంచిది.

గోపాల్‌పేట జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవం

పనపర్తి, మార్చి 20

పనపర్తికి అరుమైళ్ల దూరంలో గల గోపాల్‌పేటలో జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవం యిటీవల జరిగింది.

గూడ్సు ప్రమాదంలో ముగ్గురి మృతి

5 గురికి గాయాలు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, మార్చి 20

గత శనివారం వాలేరు మార్గంలో జడపాడు యిచ్చాపురం మధ్య గూడ్సుబండి వంతెనపైనుంచి క్రింద నదిలో పడటంలో ముగ్గురు మరణించినట్టు, మరో 5 మంది తీవ్రంగా గాయపడినట్టు, నేడు ఇక్కడికి అందిన అధికారవార్తల ద్వారా తెలుస్తున్నది

గూడ్సుఇంజను, 16 వ్యాగెన్లతో సహా వంతెన దాటుతుండగా పట్టాలు తప్పి నదిలో పడింది.

ఇంజన్ డ్రైవర్, ఫైర్‌మెన్, గాంగ్‌మన్ ఈ ప్రమాదంలో మరణించారు.

ఈ ప్రమాదం వల్ల లక్ష 50 వేల రూపాయలు నష్టమైనట్టు అంచనా. రైళ్ళ రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది.

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలు

అధికారపార్టీవారితో సమంగా ప్రచురించాలని సూచన

హైదరాబాదు, మార్చి 20

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) ప్రసంగిస్తూ ప్రతిపక్షాలవారు తెచ్చిన తీర్మానాలు చేసిన ప్రసంగాలను కూడా ప్రభుత్వ పక్షంవారి వాటితో సహా ప్రచురించాలని సూచించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ శ్రీ సుబ్బారెడ్డిగారికి ఇంగ్లీషైపై ఉన్న మమకారం, ఆ భాషలో వారికున్న ప్రావీణ్యం జగమెరిగినది గనుక ఆరంభంలో తమకు తెలుగు భవితవ్యాన్ని గురించి కొంత ఆందోళన కలిగినదనన్నారు. శ్రీకాళేశ్వరరావు గారి హయంలో తెలుగును అధికార భాషగా చేయటానికి ప్రాథమికచర్యలు చాలావరకు గైకొనబడ్డాయి. సభలో కార్యక్రమం చాలావరకు తెలుగులోనే జరిగేది. ఈ పద్ధతి ఇకమీదట కూడా కొనసాగగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. రాష్ట్రప్రభుత్వాధికారులను, హక్కులను కేంద్రం అతిక్రమించకుండా చూడవలసిన బాధ్యత కూడా స్పీకర్‌పై ఉన్నవన్నారు. శాసనసభకు ప్రత్యేక పదివాలయాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని కూడా శ్రీ సుబ్బారెడ్డి పరిశీలించాలన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాంగ్రెస్) పోటీ లేకుండా స్పీకర్‌ను ఎన్నుకొనే ఆంధ్ర అసెంబ్లీ సాంప్రదాయాన్ని ఈ సారికూడా పాటించినందుకు హర్షాన్ని ప్రకటించారు.

స్పీకర్‌గా శ్రీసుబ్బారెడ్డి ఎన్నిక కారణంగా న్యాయవాద వృత్తికి నష్టం సంభవించినప్పటికీ శాసన సభకు, తద్వారా రాష్ట్రమంతటికీ లాభం చేకూరినదని అన్నారు.

శ్రీమతి రోజామిత్రి, శ్రీ మనిరుక్మిణీదేవి మహిళలపట్ల సానుభూతితో వ్యవహరించాలని కొత్త స్పీకర్‌ను కోరారు.

శ్రీయుతులు మహమ్మద్ ఇస్మాయిల్, పోతుల గున్నయ్య, కాట్టంశ్రీరామమూర్తి, జి. సూర్యనారాయణ, గుంటూరు భావనయ్య, టి. వి. రామయ్య, వందేమాతరం రామచంద్రరావు, అప్పల నాయుడు, పి. నారాయణరెడ్డి, జి. వెంకట రామయ్య, డి. వి. రమణారెడ్డి, డి. వి. రామయ్య చౌదరి, లక్ష్మారెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, ఆంథోనిరెడ్డి, పి. వి. చౌదరి పరకాల శేషావతారంలోని తరులుకూడ స్పీకర్‌ను అభినందిస్తూ ప్రసంగించారు.

అల్జీరియాలో శ్వేత జాతి రహస్యసైనిక ఉద్యమ విజృంభణ

సమితిలో ఆసియా ఆఫ్రికా వర్గాల ఆందోళన

ఐక్యరాజ్యసమితి, మార్చి 20

అల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందపట్ల సమితిలో ఆసియా ఆఫ్రికా వర్గాల వారు తమ హర్షాన్ని ప్రకటించారు. కాని వారిలో కొందరు శ్వేతజాతి రహస్య సైనిక సంస్థ అత్యాచారాలు ఉధృతం కావటం పట్ల తమ ఆందోళనను కూడా వ్యక్తంచేస్తున్నారు

51 దేశాలతో కూడిన ఈ వర్గం నిన్న రహస్య సమావేశానంతరం ఒక ప్రకటన చేసింది. స్వతంత్ర అల్జీరియా త్వరలోనే అవతరించి, సమితిలో సాటి దేశాల సరసన సముచిత స్థానాన్ని అలంకరించగలదని ఆ ప్రకటనలో వారు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

రహస్య సైనిక సంస్థ దౌర్జన్యకాండను అరికి వేయటం ఇంకా జరగవలసి ఉన్నది. తాత్కాలికంగా నేనయినప్పటికీ అల్జీరియాలోని కొన్ని స్థావరాలను ఫ్రాన్స్ అధీనంలో ఉంచే ఏర్పాటు పై వారు వ్యాఖ్యానించారు.

స్వతంత్ర అల్జీరియా ప్రధాన ప్రభుత్వ ప్రతినిధి నేటి సమావేశానంతరం విలేకరులతో ప్రసంగిస్తూ మొన్నటి ఒప్పందం ప్రకారం, శాంతి, భద్రతల నిర్వహణకై అల్జీరియా అధికారంలో ఒక ప్రత్యేక సైనికదళం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్జీరియా, ఫ్రాన్స్ సేనలు జోక్యం చేసుకోవని, అల్జీరియ పాలక మండలి అభ్యర్థించనిదే ఫ్రెంచి సైన్యాలు జోక్యం చేసుకోవని, ఆయన అన్నారు.

అల్జీరియాకు స్వతంత్రం లభించటానికి కనీసకాల పరిమితి మూడు నెలలనీ గరిష్ఠ కాలపరిమితి ఆరునెలలనీ ఆయన పేర్కొన్నారు.

అల్జీరియా స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన వారి సంస్మరణార్థం ఈ సమావేశం రెండు నిముషాలసేపు మౌనాన్ని పాటించినది.

పాకిస్తానీయులు అపహరించిన ఇండియా వాలంటీరు

పశ్చిమబెంగాల్ ఆక్షేపణ

కలకత్తా, మార్చి 20

పశ్చిమబెంగాల్ నేషనల్ వాలంటీర్ల దళంలోని ఒక సభ్యుని ఈ నెల 15వ తేదీన అపహరించినందుకు రాష్ట్రప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలిపిందని హోంశాఖ మంత్రి శ్రీ కె. పి. ముఖర్జీ నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

సరిహద్దులోని పుస్తి ఘట స్థావరం వద్ద ఈ సంఘటన జరిగిందని మంత్రి తెలిపారు.

వాలంటీర్ అయిన పారితోష్‌కు మార్‌దాస్ అనే జాలుని భారతభూభాగంలోనే ఉండగా పాకిస్తానీయులతనిపై దాడి జరిపి బలవంతంగా ఎత్తుకపోయారని కూడా మంత్రి వివరించారు.

మానవ హక్కుల సంఘ చైర్మన్‌గా ఎం. జార్జి హకీం ఎన్నిక

న్యూయార్కు, మార్చి 20

లెబనాన్ శాశ్వతప్రతినిధి ఎం. జార్జి హకీం మానవ హక్కుల సంఘానికి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నిక యిరవై ఒక్క సభ్యులు గల సంఘ 18వ సమావేశంలో జరిగింది.

ప్రతీ సంవత్సరం భారతప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా యీ సంఘాధ్యక్షులుగా వున్నారు.

హైదరాబాదు, మార్చి 20

మార్చి 13 వ తేదీన ప్రారంభించబడిన బేరియమ్ రసాయనాలజాబితా 40 లక్షం రూపాయిలకంటే అధికం ఉత్పాదన వచ్చినందున మార్చి 18 వ తేదీన ఆపివేయబడింది.

లోకసభసభ్యుడు డాక్టర్ మేల్కొటే షష్టిపూర్తి ఉత్సవాలు ఈ నెల 19 వ తేదీన నృపతుంగ బహుశాస్త్ర సాధక పాఠశాలలో జరిగాయి ఈ సందర్భంలో ఆయనను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభినందిస్తున్న దృశ్యం

నాస్మృతి పథంలో భాషా నిలయం

శ్రీ కృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయ వజ్రోత్సవ సందర్భమును పురస్కరించుకొని, యీ గ్రంథాలయాన్ని గూర్చి స్మృతి పథంలోవున్న నాలుగు మాటలు వ్రాయవలె ననుకొంటున్నాను. నేను పండితుడను కాను. సుప్రసిద్ధ రాజకీయ వేత్తను కాను. ధనాఢ్యుడను కాను. కాని చాలా కాలంగా ఈ గ్రంథాలయములో సభ్యుడుగా ఉండడమువల్ల నాకు జ్ఞప్తికి వస్తున్న విషయాలు కొన్ని చెపుతాను. ఆంధ్ర ప్రదేశం అవతరించిన 6 ఏండ్ల తర్వాత యీ గ్రంథాలయం, దాని కార్యకలాపాలను ఏ తీరుగా జరిపిందీ ఒక్కమారు సింహావలోకనము చేసి చూస్తే ఒక విధంగా అఖిలాంధ్రోద్యమానికి ఈ గ్రంథాలయం పునాది రాయేమో అని అనిపిస్తుంది, దీని నామకరణమే శుభములలో గాని, శ్రోత స్మార్తములలో గాని ఇతర లౌకిక వృత్తులలోగాని పేర్కొనక గన్న వారందరూ హైదరాబాదు వచ్చినప్పుడు, ఈ గ్రంథాలయమును చూసియో, ఇక్కడ ఉపన్యసించియో, వీరికి సత్కరింపబడియో తిరిగి వెడలెడివారు. ఆంధ్రోద్యమ వ్యాప్తికి సాధ్యమునకు, ప్రత్యక్షంగా గాని, మరోవిధంగా గాని, ఈ గంథాలయము తోడ్పడిందని చెప్పడం సాహసం కాదు.

నేను రావిచెట్టి రంగారావుగారి యింట్లో ఉండడం చేత వారి కుమారుడైన శ్రీ నరసింహారావు గారికి నన్ని హితుడను కావడం చేత 1927 సం. మొదలు నేటివరకు ఈ గ్రంథాలయములో సభ్యుడుగా ఉన్నాను. సాధారణంగా ఈలాంటి సమయాల్లో ఎవరెవరు ఎంత సహాయము చేసినా తరి ఎవరి కృషివల్ల యీ సంస్థ ఇంత పెద్దది అయిందో చెప్పడం అలవాటు. ఈ గ్రంథాలయంలోని విశిష్టత ఏమిటంటే కవి పండిత సత్కారం. స్వర్ణోత్సవ సంచిక చూచినట్లయితే వివరాలు తెలుస్తాయి. కవులు, గాయకులు, ప్రముఖ నాయకులేగాక, శ్రీ కావ్యకంఠ గణపతి శాస్త్రులుగారు- గణపతిమునివంటి సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు, శ్రీ గంటి లక్ష్మీనృసింహశాస్త్రి, శీకర్ల అగ్నిహోత్రశాస్త్రి మున్నగు మంత్రశాస్త్రవేత్తలు, ప్రసిద్ధులగు వేదపండితులెందరో సన్మానింపబడినారు. వేదం మొదలుగా సకల భారతీయ సంస్కృతిని పురస్కరించుకొని రూపొందిన ఆంధ్ర సంస్కృతీ సాహిత్యములయందు ప్రజా సామాన్యమునకు అపారమగు భక్తి శ్రద్ధలు కల్పించినది ఈ గంథాలయము. ఈ విజ్ఞాన వికాసమే ప్రజా శ్రేయస్సుకు తోడ్పడు ఇతర ఉద్యమములకు పూనాది యైనది. ఈ నాటికి యీ సంస్థ మన రాజధాని నగరంలోను, అఖిల ఆంధ్ర గంథాలయములలోను ప్రముఖ స్థానము వహించినది. ఆ సంస్థకొరకు యథాశక్తి పరిశ్రమ చేసి, ఈనాటి ఉత్సవములో పాల్గొనే అదృష్టముకలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను: నేతబంధనకునీలుడు. జాంబవంతుడు మున్నగు ప్రముఖులే గాక సకలవానర కోటి సాయపడినదని చెప్పుట ఎంత సత్యమో, మము బోంట్లు ఈ గ్రంథాలయమునకు యథాశక్తి సేవ చేసినామనుట అంతే సత్యము. దీనికి ఉజ్జ్వల భవిష్యత్తు గలదనుట యథార్థయోక్తి కాజాలదు.

శ్రీగంటి లక్ష్మీనారాయణ

ప్రదమైనది. ఏ మహారాజు పేరు ఆంధ్రుల చరిత్ర, సంస్కృతిలో స్వర్ణాక్షర లిఖితమయిందో ఆయన పేరుపెట్టి ఈ ప్రాంతమునందలి ఆంధ్రభాషాస్థితిని గమనించి దాని ఉన్నతికొరకు గాను, ఈ భాషా నిలయమును స్థాపించినారు శ్రీమునగాల రాజాగారు శ్రీ రావిచెట్టి రంగారావుగారు, శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగార్లు. ఈ గ్రంథాలయములోని విశిష్టత ఏమిటంటే దీనికి ఆంధ్రేతరులయిన మహనీయులందరి ఆదరాభిమానములో లభించడమే. అట్టి వారిలో పేర్కొదగ్గవారు 1. శ్రీ రాజాప్రతాపగిర్జీ, 2. శ్రీ రాజాపన్నాలాల్ పీతి, 3. శ్రీ రామన్నాయిక్, 4. రాజా బహద్దర్ అరనాముదయ్యంగార్, మొదలగు ప్రముఖులు. ఈ గ్రంథాలయ స్థాపనమూలముగా తెలంగాణములోని జిల్లా కేంద్రాలలో ఎన్నియో తెలుగు గ్రంథాలయాలు వెలసినవి. ఈ గ్రంథాలయోద్యమమూలానే - తెలంగాణా-నిజాం రాష్ట్రములోని ఆంధ్రులందరిలోను, నవచైతన్యము, నవభాషాభిమానము కల్గినది. ఆంధ్రదేశమున సంగీత సాహిత్యాభివృద్ధి కనుగుణంగా ఈ గ్రంథాలయము తన కార్యకలాపాలను ఏ తీరుగా జరిపిందీ ఒక్కమారు సింహావలోకనము చేసి చూస్తే ఒక విధంగా అఖిలాంధ్రోద్యమానికి ఈ గ్రంథాలయం పునాది రాయేమో అని అనిపిస్తుంది, దీని నామకరణమే శుభ

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం భవన విస్తరణ

నగర కార్పొరేషన్ చే రు. 5000 మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయం వజ్రోత్సవ సందర్భంలో నగర కార్పొరేషన్ 5 వేల రూపాయల విరాళాన్ని నేడు మంజూరు చేశారు.

ఈ మొత్తాన్ని భాషానిలయ భవన విస్తరణకు, వినియోగిస్తారు.

నాంపల్లిలోని మునిసిపల్ అతిథి గృహంలో వస్తుసామగ్రిని కొనుగోలు చేసే నిమిత్తం 5064 రూపాయలను కూడా కార్పొరేషన్ కేటాయించింది.

శ్రీ స్వామి వివేకానంద రచనలను తెలుగు భాషలోనికి తర్జుమా చేసి ప్రచురించడానికి మదరాసులోని శ్రీ రామకృష్ణ మఠానికి 5 వేల రూపాయలను కూడా కార్పొరేషన్ మంజూరు చేసింది.

అల్జీరియాలో ఆల్లర్లు

10 నుంది మృతి

ఓరన్, మార్చి 20

ఓరన్‌కు తూర్పుగా 25 మైళ్ళదూరంలోని సైంట్-డెనిస్-డు-సింగ్ వద్దనేడు జరిగిన సంఘర్షణలలో కనీసం 10 మంది అయినా హత్య చేయబడి ఉంటారని అంచనా వేశారు.

నిన్న ముస్లిం ప్రెంచి దళాలు నలుగురు, ముస్లిం పౌరులు ముగ్గురు హత్య చేయబడ్డారు.

రాష్ట్ర సమాచార న్యాయశాఖల మంత్రి నిజామాబాద్ పర్యటన

నిజామాబాదు, మార్చి 20

శ్రీ పి.వి. నరసింహారావు సమాచార న్యాయశాఖల మంత్రిపదవిని అలంకరించి తరువాత మొదటిసారిగా ఈ జిల్లా పర్యటనకై వచ్చారు. జిల్లా జైలును మంత్రి పరిశీలించినతరువాత అనంతరెడ్డి ఎడ్వొకేట్ మంత్రి గౌరవార్థం ఒక విందును ఏర్పాటుచేశారు. ఈ విందున జిల్లాకలెక్టర్ ఇంకా అనేకమంది అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు. (స్వ. వి)

విద్యామంత్రి పర్యటన

హైదరాబాద్, మార్చి 20

విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు మార్చి 23వ తేదీ ఉదయం నిజామాబాదులో మద్రాసు వెడతారు. 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆయన హైద్రాబాదు చేరుకుంటారు.

కోరినప్పుడు వెళ్లిపోటానికి పోర్చుగల్ ఖైదీలకు సౌకర్యం

రాజ్యసభలో నెహ్రూ హామీ

న్యూఢిల్లి మార్చి 20

గోవా మాజీగవర్నర్ జనరల్, పోర్చుగీస్ సైనికులు, నిర్బంధంలో ఉన్న రక్షకభట సిబ్బంది, తాము ఎప్పుడు స్వదేశానికి వెళ్ళదలిస్తే అప్పుడు వెళ్ళవచ్చునని వారికి తెలిపినట్టు, భారత ప్రధానమంత్రి నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

గోవా డయ్యూ డామన్లనుంచి పోర్చుగీసు నిర్బంధితులను స్వదేశానికి చేర్చుకోవలసిందిగా ఇండియా చేసిన సూచనపై లిస్బన్ పైభరి మందకోడిగా ఉన్న కారణాన పైవిధంగా తెలియజేయడమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

గోవా డయ్యూ డామన్లను తిరిగి మాతృభూమి ఒడిలో చేర్చే రాజ్యాంగం 12 వ సవరణ బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ నెహ్రూ పైవిషయాలను తెలిపారు 450 సంవత్సరాల పోర్చుగీస్ పాలన పాలనపై ఈ బిల్లు చరమ వాక్యం లిఖిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు.

గోవా కేంద్రపాలిత ప్రాంతంగానే కొనసాగింపు

సంప్రదాయాలకు రక్షణ కల్పించగలమని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, మార్చి 20

గోవా ప్రజల సాంప్రదాయాలు, సంస్కృతి, మతం, భాష, మొదలైన విషయాల రక్షణకు సాధ్యమైనంత స్వాతంత్ర్యంతో గోవాను కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంచాలని ప్రభుత్వం వాంచిస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో పునరుద్ఘాటించారు.

హర్ష ధ్వానాల మధ్య గోవాకు సంబంధించిన రెండు బిల్లులను సభలో ఆమోదించారు. మొదటి షెడ్యూలులో గోవా, డామన్, దయ్యూ ప్రాంతాలను చేర్చుటకు రాజ్యాంగాన్ని సవరించాలని మొదటి బిల్లు ఉద్దేశిస్తున్నది. రెండవ బిల్లు ఆ ప్రాంతాల పరిపాలనకు సంబంధించినది. ఈ రెండు బిల్లులను ఇదివరకే లోక్‌సభ ఆమోదించింది.

రెండవ బిల్లుపై జరిగిన చర్చలో న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రసంగిస్తూ, నిర్బంధంలో ఉన్న 3,500మందిని పోర్చుగీసు వారిని తీసుకవెళ్ళేందుకు న్యాయ సమ్మతమైన కాలవ్యవధిలోగా పోర్చుగీసు ప్రభుత్వం యేవిధమైన ఏర్పాటు చేయనిపక్షంలో, వారిని గోవామండి పంపివేయడానికి ప్రభుత్వం అవసరమైన అన్నిజర్చలు తీసుకుంటుందని చెప్పారు. శతాబ్దాల తరబడి అతిహీనమైన పద్ధతిలో సైనిక పాలన జరిపిన వారిని ఆ ప్రాంతం నుండి ఉపసంహరించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కూడా శ్రీ సేన్ ప్రకటించారు.

ఆఫ్ఘన్ సంగీత కళాకారుల కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 20

ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన తొమ్మిదిమంది సభ్యులు గల సంగీత కళాకారుల ప్రతినిధివర్గం ఒకటి మార్చి 26, 27 తేదీలలో సాయంత్రం ఏడు గంటలకు గాంధీ భవనం ఆడిటోరియంలో కొన్ని కార్యక్రమాలనిస్తుంది. ప్రవేశం అహ్వానాలపై వుంటుంది. వీటికి రాదలిచిన వారు సమాచార పౌర సంబంధాల శాఖలోగల రాష్ట్ర యాంత్రిక సమాచార కేంద్రం నుంచి పాస్ లను తీసుకోవాలి.

జనవాణి

దాగుడుమూతల విద్యుత్

ఆర్యా!

ఈ మాసములో చాలా వరకు ఏడు సార్లు మేము నివసించు ప్రాంతములో విద్యుత్ సరఫరా ఆగి మారైనందిన కార్యక్రమములకు ఆటంకము లేర్పడుచున్నది. రోజుకు పలుమార్లు ప్రతి 15, 20నిమిషముల కొకసారి విద్యుత్ సరఫరా ఆగుచు, సరఫరాఅగుచున్నది. దీనివలన మాబోటి విద్యార్థులకు పరీక్షల సమయములో ఈ దాగుడుమూతల విద్యుత్‌తో విద్యాభ్యాసము సరిగా జరగడము లేదు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ సిటీ బోర్డు వారు విద్యుత్ ఆగిపోవుటకుగల కారణములను గమనించి ఇకముందు ఎలాంటి అవరోధములు కలుగకుండ జాగ్రత్తవహించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

నామదేవు

ఎ. నారాయణ

హుస్సేన్‌ఆలం (హైదరాబాదు)

* * *

చిత్రశాల ముందు పానశాల

ఆర్యా,

కామరెడ్డిలోని టాకీటాకీస్‌కు ఎదురుగామున్న రోడ్డుమీదనే [టాకీస్‌కు దాదాపు అరఫర్లాంగు దూరంలోపే] కల్లు-దుకాణం ఉంది. ఆ దుకాణం ముందు, చిరుతిండ్లు అమ్ముకొనే చిల్లర బేరగాళ్ళు- వాళ్ల వద్ద కొనుక్కొనే తాగుబోతు రాయుళ్ళు యీగలు ముసురుకొన్నట్లు ముసురుకొని ఉంటారు. అటు వెళ్ళే సినిమాప్రేక్షకులు తాము స్వయంగా తప్పుకొని వెళ్ళవలసిందే గాని ఆ బేరగాళ్ళుగాని, తాగుబోతు- పెద్దలు గాని పనేమీ తప్పుకోరు. ఒక్కొక్కప్పుడు పెద్ద పెద్దగా వాగుతూ- వదరుతూ తందానా తొక్కుతూ బాటసారులమీద తూలిపడడంగూడా సంభవిస్తూనే ఉంది.

అందువల్ల మునిసిపాలిటీవాళ్లు తడమే ఆ కల్లుదుకాణాన్ని అక్కడి నుండి ఎత్తివేసి ఎక్కడో ఊరికి దైనట్టు నలుగురూ తిరగనిచోట పెట్టడానికి ఏర్పాట్లు చెయించవలెనని విశ్వసిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి జాప్యమూ పనికిరాదు.

భవదీయ,

జి. ఆర్. కె. రెడ్డి.

జమ్ము కాశ్మీర్‌లో తిరిగిఎన్నికలు జరపాలట

జమ్ము, మార్చి 20

జమ్ము రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు చెల్లనేరవని, తిరిగి వెంటనే ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష ప్రజా పరిషత్తు కోరింది.

'అనాసిన్'

అందలి నాలుగు మందులతో

నొప్పిని నివారించును | నరములను శమనపరచును | నీరసమును పోగొట్టును | జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో నొప్పిని అతి వేగముగాను, పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్ళు నొప్పులను అతి వేగముగా నివారించును.
(2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.
(3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది.
'అనాసిన్' ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.

ఆరోగ్యకరంగా సీలు చేయబడిన సెలోసేన్ ప్యాకెట్‌లో దొరుకును. ధరలు 13 న. పైసల

కర్నూలు పోలీసు స్టేషన్ లాకప్‌లో ఒకని ఆత్మహత్య

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 20

దొంగతనం అభియోగంపై కర్నూలు పోలీసులు అరెస్టు చేసిన ఒక వ్యక్తి గత ఆదివారం పోలీసు లాకప్‌లోనే మరణించినట్టు నేడిక్కడికి వార్త అందినది

ఆతనిశవం ఇనుప కమ్ములనుంచి వ్రేలాడుతుండగా పోలీసులు కనుగొన్నారు.

ఈడిగ హనుమంతు అనే ఈ వ్యక్తి వద్ద ఉండిన ఒక రిబాల్వారును, కొంత మందుగుండు సామానును, కొంత సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్తువులను ఆ వ్యక్తి తన యజమాని శ్రీ వీరారెడ్డి అనే ఆయన ఇంటినుంచి దొంగలించినట్టు నేరం ఆరోపించబడింది.

ఆతను "లంగోటాలో" ఉరివేసుకున్నట్టు తెలిసింది. ఈ విషయంపై సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో శ్రీరామనవమి మహోత్సవాలు

హైదరాబాదు, మార్చి 20

శ్రీరామనవమి మహోత్సవాలు నగరంలోని రాజాప్రతాపగిర్ జీ కోటిలో ఈ నెల 22 వ తేదినుంచి వచ్చేనెల 15 వ తేదివరకు జరుగుతాయి

ఈ ఉత్సవాలను శ్రీ సుబ్రహ్మణ్య సమాజం నిర్వహిస్తున్నది. ప్రప్రథమంగా ప్రారంభించనున్న శ్రీ విష్ణు సహస్రనామకోటి అర్చన ఈ ఉత్సవాలలో ప్రత్యేకంగా పేర్కొనదగ్గ విషయం. ఉదయం, సాయంత్రం రెండువేళల ఈ అర్చన జరుపుతారు.

వచ్చేనెల 11 వ తేదినుంచి మూడు రోజులపాటు తిరువారూర్ శ్రీ రామచంద్రశర్మచే హరికథాకాలక్షేపం జరుగుతుంది. 14 వ తేదీన అఖండ రామనామయజ్ఞం జరుగుతుంది. 15 వ తేదీన పేదలకు అన్నదానం చేస్తారు.

ఫ్రాన్స్, అల్జీరియాలోని రాజకీయ ఖైదీల విడుదల

ఫ్యారిస్, మార్చి 20

నిన్న జరిగిన ప్రెంచి మంత్రి వర్గ సమావేశంలో ఆమోదించబడిన అనేక నిర్ణయాలలో ఫ్రాన్స్ అల్జీరియాలలో రాజకీయ ఖైదీలందరినీ మన్నించి విడుదల చేయాలనికూడా ఒక నిర్ణయం తీసుకొనబడింది.

దీనితోపాటు ధ్వార్జన్య వాదులు చర్యలను గురించి విచారించటానికి కూడా కొన్ని ప్రత్యేక న్యాయ స్థానాల నెలకొల్పాలనికూడా నిర్ణయించారు.

అదిలాబాదు నుండి బేలాకు రోడ్డు

అదిలాబాదు, మార్చి 20

అదిలాబాదు నుండి బేలాకు వేయబడిన రోడ్డును శ్రీ విఠల్ రావు ఎం. ఎల్. ఎ. యీ నెల 15 తేదీన ప్రారంభోత్సవం చేసారు.

రోడ్డు వేయడంవలన ప్రజానీకానికి అనేక విధాల ఉపయోగం గానుంటుందనీ, రాకపోకలు సులువుగా సాగుతాయనీ. యీ విషయంలో ప్రజలు సహకరించినందుకు శ్రీ రావు అభినందించారు.

ఖమ్మంజిల్లా నాటక పోటీలు

(స్వకీయ విలేఖరి)

భద్రాచలం, మార్చి 20

ఖమ్మం జిల్లా ఏకాంక నాటిక, ఏకపాత్రాభినయ పోటీల అధ్యక్షుడు శ్రీ యం. రాఘవేంద్రరావు, బి. యస్. సి. (అగ్రి) గారు, నాటక పోటీలు జిల్లా మొత్తంమీద యిచ్చుటకు 30 మైళ్ళ దూరంలో యున్న చెర్ల అనే గ్రామంలో 26వ. తేదీనుండి, జరుపబడుతాయని యిప్పటివరకు వచ్చిన ప్రవేశ దరఖాస్తులను బట్టి పరిస్థితి ప్రోత్సాహకరంగా యున్నదని తెలియ జేశారు.

యీ నాటక పోటీలు నూగూరు తాలూకా తృతీయజ్లాకు మేళాఉత్సవాలలో ఒకపర్వ జరుపబడును. జిల్లా ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు యీ ఉత్సవాల్లో పాల్గొన గలరని తెలుస్తున్నది.

నాందేడ్ బర్షీలమధ్య బస్సు ఏర్పాటు

నాందేడ్, మార్చి 20

మహారాష్ట్రా ఎస్. టి. కార్పరేషన్ వారు నాందేడ్‌కు బర్షీలకు మధ్య బస్సులు నడపడం ప్రారంభించారు. దూరం 152 మైళ్లు. బస్సు లాటూరు, లాతూర్ గుండా వెడుతుంది.

ఆర్మూర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

మంత్రి నరసింహారావు ఉద్బోధ

ఆర్మూర్, మార్చి 20

సమాచార న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈనెల 17వ తేదీ ఉదయం శాసనసభ్యుడు డి. రాజారాంతో కలిసి యిక్కడికి రాగానే డిప్యూటీ కలక్టర్, మున్సిఫ్, మెజిస్ట్రేట్, మొదలగు ఉన్నతాధికారులు అనేకమంది ప్రజలు మంత్రి గారికి అఖండ స్వాగత మిచ్చారు.

తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవములలో మంత్రి పాల్గొన్నారు.

విద్యార్థిసంఘ నాయకుడు శ్రీ గంగారాం అతిథులకు స్వాగతం తెలియజేశారు.

విద్యార్థులు చదువులపై ఎక్కువశ్రద్ధ చూపి ఉత్తీర్ణుల సంఖ్య పెరగటానికి తోడ్పడవలయునని శ్రీ నరసింహారావు అభిలాషించారు. (స్వ. వి)

శ్రీమతి కెన్నెడీ జైపూర్ చంద్రమహల్ సందర్శన

జయపూర్, మార్చి 20

శ్రీమతి కెన్నెడీ ఆమె సోదరితో కలసి శ్రీమతి కెన్నెడీ ఆమె సోదరి రాజ్‌మహల్ నుండి బయల్దేరి నగరవాదుల ద్వారా చంద్రిమహల్ చేరారు.

మహారాజా ప్రదర్శనశాల డైరక్టర్ల కవ్వార్ సంగ్రామ్ సింగ్ అతిథులను ప్రదర్శనశాలకు తీసుకొని వెళ్ళారు.

ఈ ప్రదర్శనలలో మొగలుల నాటి ఆభరణాలను చూచి శ్రీమతి కెన్నెడీ చాలా ముగ్ధులైనారు.

ఆ తరువాత దుస్తుల ప్రదర్శనశాలను కూడా వారు తిలకించారు.

సస్యశ్యామల రూపం ధరిస్తున్న 'పాలి' ఎడారి



ముందు అణ్వాస్త్ర పరీక్షల నిషేధం అత్యంత ఆవశ్యకం

నిరాయుధీకరణపై తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవాలని జెనీవా సభలో మీనన్ ఉద్ఘాటన

జెనీవా, మార్చి 20

నిరాయుధీకరణ ఒప్పందం తుది స్వరూపం ఏదైనప్పటికీ, ఆ విషయం అలా ఉంచి, అణ్వాస్త్ర పాటవ పరీక్షలను విరమించడం అత్యంత అవసరమని భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు 17 రాజ్యాల సమావేశంలో ఉద్ఘాటించారు.

స్వీడిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఎస్టెన్ అండెన్ సూచించినట్టు నిరాయుధీకరణ తుది ఒప్పందపు రూపురేఖలను తీర్చి దిద్దేలోపుగా మనం ఏదో ఒక విధమైన తాత్కాలిక ఒప్పందానికి రావడం అవసరమని శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

ప్రస్తుత నిరాయుధీకరణ సంప్రతింపుల ఫలితాలను అలా ఉంచి, ఈ సంప్రతింపులు సాగుతున్న కాలంలోనే, ప్రస్తుతపు రహస్య అణ్వాస్త్ర పాటవ పరీక్షలను కనుగొనే ఏర్పాట్లకు తోడుగా, తటస్థదేశాలలో మానిటరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం అవసరమని కూడా శ్రీ మీనన్ సూచించారు.

తగినంత కనీసపు అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద, అణ్వాస్త్రపరీక్ష నిషేధ ఒడంబడికపై సంతకం చేయడానికి బ్రిటన్ సిద్ధంగా ఉన్నదని, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం సమావేశంలో చెప్పారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం, అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రారెడ్డి అధ్యక్షతన నేడు సమావేశమై గత ఎన్నికలలో పార్టీ ఫలితాలకు సంబంధించిన విషయాలను సమీక్షించింది.

కార్యవర్గం లేకుండా సమావేశమై పార్టీ భవిష్యత్కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

శ్రీ కాళేశ్వరరావుకు స్వతంత్రపార్టీ జోహార్లు

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని స్వతంత్ర పార్టీ సభ్యులు నిన్న "రంగాభవన్"లో సమావేశమై మాజీ స్పీకర్ శ్రీ ఎ కాళేశ్వరరావు అకాల మృతికి గాఢ సంతాపాన్ని తెలిపారు.

సంతాప సభకు రాష్ట్రస్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

రాజ్యసభ ఎన్నికలు

ఇండిపెండెంట్ అభ్యర్థికి స్వతంత్రపార్టీ మద్దతు

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్రంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాజ్యసభకు పోటీచేస్తున్న శ్రీ బి. పాపిరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని అసెంబ్లీలోని స్వతంత్రపార్టీ నిశ్చయించింది.

ఎన్నికలు ఈనెల 29వ తేదిన జరుగుతాయి.

నిరాయుధీకరణ సభలో మీనన్ ప్రసంగం

అణ్వాస్త్ర పరీక్షల జాడతీసే మార్గాలను సూచించగలవట

జెనీవా, మార్చి 20

అణ్వాస్త్రపరీక్షల ఆచూకిని సేకరించే అత్యంత శక్తివంతమైన సాధనాలతో కూడిన కేంద్రాలను కొన్ని తటస్థ దేశాలలో నెలకొల్పటానికి గల అవకాశాలను సూచిస్తూ, భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో ప్రసంగించనున్నట్టుగా తెలుస్తున్నది.

అణ్వాస్త్ర యుతమైన దేశాలలో నేడు ఆ ఆచూకిని తెలిపేందుకై నెలకొల్పిన సాధనాలకు కొత్తగా తెలిపే ఈ కేంద్రాలు తోడ్పడగలవనీ, అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం ఉల్లంఘనకు నిరోధంగా ఉపయోగపడగలవనీ భావించటం జరుగుతున్నవి.

త్వరలోనే అల్జీరియా రిఫరెండం

ప్రెసిడెంట్ డిగోల్ ప్రకటన

పారిస్, మార్చి 20

అల్జీరియా పట్ల తన విధానంపై జాగుచేయకుండా జనవాక్య సేకరణ జరపడానికి ఫ్రాన్స్ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రెసిడెంట్ డిగోల్ నేడు ప్రకటించినారు.

ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ అసాధారణ సమావేశంలో ప్రెసిడెంట్ సందేశం చదవబడినది. అసెంబ్లీ ప్రెసిడెంటు శ్రీ యం. జాకస్ ఛాబన్ డెల్మాస్ డిగోల్ సందేశాన్ని చదివినారు.

యుద్ధ విమరణ సంధి సత్ఫలితాలను ఎవరూ అనుమానించడానికి ఆస్కారమేమీ లేదనీ, దానిని అమలుచేయడంలో అనేక సాధక బాధకాలున్నవనీ, కాని దానిని అమలు చేయగలమనీ, ఆత్మవిశ్వాసం తమకు ఉన్నదనీ ప్రెసిడెంట్ డిగోల్ తన సందేశంలో పేర్కొన్నారు.

సాలార్ జంగ్ వస్తుప్రదర్శనశాల

హైదరాబాదు, మార్చి 20

హోలీ ధులాండి ఉత్సవం సందర్భంగా హైదరాబాదులోని సాలార్ జంగ్ వస్తు ప్రదర్శనశాలను మార్చి 22 వ తేదీన మూసివేస్తారు.

ఇంటి ఆడబడచువలె అందరినీ ఆకర్షించిన కెన్నెడీసతి

న్యూఢిల్లీ, మార్చి 20

"ఎక్కడికి వెళ్ళినా ఆమె ప్రజల్ని రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ విల్‌కుదంతంతో చేసిన ఒక పాడరు విముగ్ధంచేసింది. తలలో నాలికలా మెసి శ్రీమతి కెన్నెడీ ఇండియావర్యటనాను బాగ్స్‌ను బహుకరించారు.

భవాన్ని అభివర్ణించారు.

శ్రీమతి కెన్నెడీ, ఆగ్రా, జార్ణాని, ఉదయపూర్, జయపూర్, తదితర స్థలాలలో పర్యటించినప్పుడు శ్రీ బి. కె. నెహ్రూ కూడా ఆమెతోపాటు పర్యటించారు.

శ్రీమతి కెన్నెడీ భారతదేశ పర్యటనను ఎంతో ఆనందంగా గడిపిందని శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

శ్రీమతి కెన్నెడీకిరాష్ట్రపతి బహుమతులు

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శ్రీమతి కెన్నెడీకి దంతంతో చేసిన ఒక

గవర్నర్ ప్రసంగం పట్ల పలువురు సభ్యుల అసంతృప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 20

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేటి సాయంకాలం రాష్ట్ర ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగం పట్ల సభ్యులు మిశ్రమ ధోరణిలో అభిప్రాయాలు వెలిబుచ్చారు

'నదీజలాల సమస్యపట్ల మెత్తదనం'

తెన్నేటి

ప్రజాపార్టీ నాయకుడు, మాజీ మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, కృష్ణా-గోదావరి నదీజలాల సమస్యపై ప్రభుత్వం మెత్తదనం చూపుతుందన్న తన భయం గవర్నర్ ఉపన్యాసం ద్వారా నిజమైందని, విచారం ప్రకటించారు. ఈ సమస్యపట్ల గవర్నర్ ఉపన్యాసం బహుశా ఈలా ఉంటుందనిఊహించి, కృష్ణా-గోదావరీ నదీ జలాల విషయంలో నూతన ప్రభుత్వం మెత్తదనం వహిస్తున్నట్లు తాను చెప్పడం జరిగినదని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యను గురించి తిరిగి ఇప్పుడు దేశమంతటా ఉచ్చ స్థాయిలో ప్రచారం చేసి, అఖిల పక్ష సమావేశం జరిపితే కాని ప్రభుత్వం సరైన దారిలోకి రాదని కూడా ఆయన చెప్పారు. ఈ సమస్య యావత్తు రాష్ట్రానికి సంబంధించినదనీ, ఏ ఒక్క పార్టీకో చెందినదని కాదని శ్రీ విశ్వనాథం అన్నారు.

గవర్నర్ ఉపన్యాసంలో ప్రత్యేకించి చెప్పుకోతగింది ఏమీ లేకపోయినా రామన్న సంవత్సరంలో సన్నుల భారం అధికమౌతుందని సూచిస్తున్నదని ఆయన విమర్శించారు.

'ప్రజల కష్ట నష్టాల మాటేలేదు'

నాగిరెడ్డి

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రజలు ఈనాడు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి గవర్నర్ ప్రసంగంలో పేర్కొనలేదని విచారం ప్రకటించారు ఏ ఒక్క రంగంలో తీసుకొనబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఉపన్యాసంలో ప్రస్తావించలేదని, పాతపథకాలనే తిరిగి పేర్కొనడం జరిగినదని శ్రీ నాగిరెడ్డి అసంతృప్తి ప్రకటించారు. మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో వివిధ రంగాలలో జరిగేకృషిని వివరించలేదని, కొత్త సంవత్సరంలో 17 కోట్ల మేరకు విధిస్తున్న అదనపు పన్నులు ఒక్కటే మనకు కనిపిస్తున్న అభివృద్ధి అనికూడా ఆయన అసంతృప్తి వ్యక్తపరిచారు.

'ఎన్నికల నిర్వహణపై సత్యదూరమైన వర్ణన'

రాజగోపాల నాయుడు

గవర్నర్ ఉపన్యాసం చప్పగాఉన్నదనీ, అందులో ఉత్తేజకరమైన విషయాలు కానరాలేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు విమర్శించారు. ఎన్నికల నిర్వహణ గురించి గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న విషయాలు నిజంకాదని కూడా ఆయన అన్నారు.

శ్రీ రాజగోపాలనాయుడు కృష్ణా-గోదావరీ నదీజలాల సమస్యమ ప్రస్తావించి, వెనుకటి ప్రభుత్వం ఈ వివాదం పట్ల ప్రదర్శించిన వైఖరిలో ఇప్పుడు కొంత మార్పు ఏర్పడినట్లుగా తాను భావిస్తున్నట్టు చెప్పారు.

రాష్ట్రంలో మొదటినుంచీ కరవుకాటకాలు ఏర్పడిన ప్రాంతాలలో కరవు పరిస్థితులనుతొలగించేందుకు పాశ్వాళిత చర్యలు తీసుకోగలమని ఎన్నికల ప్రచార సందర్భంగా ఉపన్యాసాలు మాత్రం యిచ్చారనీ ఇంతకూ ఆ చర్యలను గురించి గవర్నర్ ప్రసంగంలో పేర్కొనక పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

'ప్రభుత్వం విధానం హుళిక్కి'

వావిలాల

గవర్నర్ ఉపన్యాసంసహజంగా కలిగించవలసినంతటి ఉత్తేజాన్ని యివ్వలేకపోయిందని ప్రభుత్వానికి ఒకనిర్దిష్ట విధానం లేదనే విషయం సూచిస్తున్నదని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విచారం ప్రకటించారు. పరిపాలనా సంస్కరణలను గురించికాని తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టే విషయంకాని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించనందుకు ఆయన అసంతృప్తి వ్యక్తపరచారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, గ్రామాధికారుల సమస్యలను గురించికూడా గవర్నర్ ఉపన్యాసంలో పేర్కొనలేదని శ్రీ గోపాల కృష్ణయ్య విచారం ప్రకటించారు. అదనపు పన్నుల మూలంగా 17 కోట్లు వసూలుచేయాలన్న ప్రతిపాదన శోచనీయమని ఆయన అన్నారు.

పురపాలక సంఘాల కాలపరిమితిని మూడేండ్లనుంచి అయిదేండ్లకు పెంచడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని శ్రీ వావిలాల విచారం ప్రకటించారు. కృష్ణా-గోదావరీ నదీ జలాల విషయంలో వెనుకటి ప్రభుత్వ వైఖరితో పోల్చి చూడగా ప్రస్తుత ప్రభుత్వం అంతటి దృఢవైఖరి చూపడంలేదని ఆయన పేర్కొన్నారు.

'మామూలు పాతపాటే'

కె. వి. నారాయణరెడ్డి

గవర్నర్ ప్రసంగం మామూలు ధోరణిలో సాగినదని స్వతంత్ర సభ్యుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి అన్నారు.

శాసన సభ్యులు నిర్మాణ కృషికి పూనుకోవాలి

—*—

గవర్నర్ హితవు

హైదరాబాద్, మార్చి 20

సాధారణ ఎన్నికల హడావుడి పరిసమాప్తమైనందున, శాసన సభ్యులు నిర్మాణ కృషికి పూనుకోవాలని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు హితవు చెప్పారు.

ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల పాలను సమీక్షించారు.

నదీ జలాల వివాదాన్ని ప్రస్తావిస్తూ గుల్జారీ సంఘ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఈ వివాదం అందరికీ సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని ఆశాభావం ప్రకటించారు.

ఉభయ సభల సంయుక్త సమావేశం జూబిలీ హాలులో జరిగింది. గవర్నర్ ఒక్కడికి రాగానే, అసెంబ్లీ స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, స్వాగతం చెప్పారు.

పస్తులుంటున్న ధృవపు జింకలు

ఆస్లో, మార్చి 20

ఎప్పుడూలేనంతగా విపరీతమైన శీతలవాతావరణ పరిస్థితులవల్ల నార్వేలోని వేలాది ధృవపు జింకలు పస్తులుంటున్నాయి. మోటారు ట్రక్కుల్లోనూ, పాలికాప్టర్ల మీద నీటి గ్రాసాన్ని మందలదగ్గరికి చేరవేస్తున్నారు, రాయల్ నార్వీజియన్ వైమానికదళంవారి పాలికాప్టర్లనిండుకోసం ఉపయోగిస్తున్నారు. రెయిండర్లు మేతమేసే పొలాలమీద 10 అడుగులయెత్తున మంచు పడిఉంది. కొన్నిచోట్లలో యిదిబాగాఘనీభవించడంమూలంగా యీ జంతువులు తమ ఆహారాన్ని తీసుకోలేకపోతున్నాయి. (నఫెన్)

ప్రకటన

మా సోదరుడు మేడిచల్ కాపురస్తులైన గోలి కాశయ్య, వారి ఆస్తి వగైరాలకు నాకు ఏ సంబంధంలేదు. నా వ్యక్తిగత విషయాలు మంచి చెడ్డలకు కాశయ్యకు కూడా ఏ సంబంధంలేదని ఇందు మూలంగా తెలియ చేస్తున్నాను.

(సం) గోలి అంజయ్య

ఆర్. 242

లోకసభలో బడ్జెట్ చర్చ

ప్రభుత్వం అభివృద్ధికర చర్యలు గైకొనలేదని ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20

1962 - 63 వ సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక బడ్జెట్‌పై లోక్‌సభలో మొదటిరోజు నేడు జరిగిన చర్చలో లోటు బడ్జెట్ ప్రతిపాదించినారని జాతీయ ఋణ భారం పెరిగినదని ఉరలను అదుపులో పెట్టేందుకు తగిన చర్యలు తీసుకోలేదని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

నేడు చర్చలో మొత్తం ఏడుగురు సభ్యులు పాల్గొన్నారు. కాని పార్టీ నాయకులు ఎవరూ చర్చలో జోక్యం కలిగించుకోలేదు, నేడు సభ జాలించే సమయానికి చర్చ పూర్తికాలేదు. శుక్రవారంనాడు బడ్జెట్‌పై చర్చను తిరిగి కొన సాగిస్తారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ శాకూర్ దాస్ భార్గవా ప్రసంగిస్తూ భావ సమైక్యత విషయమై శ్రద్ధవహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేశంలో కులతత్వం, మతతత్వం రూపుమాసిపోలేదని మొన్న జరిగిన ఎన్నికల ద్వారా తెలిసినదని ఆయన అన్నారు.

భద్రతామండలి చర్చకు సిరియా అభ్యర్థన

ఐక్యరాజ్య సమితి మార్చి 20

ఇజ్రాయిల్‌తో ఇటీవల ఏర్పడిన ఘర్షణలవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించేందుకు భద్రతామండలి అత్యవసర సమావేశం జరపాలని సిరియా నేడు అభ్యర్థించింది.

చేవెళ్ళ బ్లాకు

హైదరాబాద్, మార్చి 20

హైదరాబాదు జిల్లాలోని చేవెళ్ళ బ్లాకులో గత ఫిబ్రవరిలో అమలు జరిగిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు ఇవి:- బొద్దుటూరులో ప్రజల ప్రయత్నం వలన అరమైలు నిడివిగల "కచ్చా" రోడ్డు నిర్మాణం జరిగినది. ప్రజలనుంచి రూ. 70ల మేరకు విరాళాలు లభించాయి. పాహాజారు మండలంలోని నాగారం గ్రామంలో ప్రజలు స్వయం కృషితో 100 గజాల రోడ్డు నిర్మించారు. ఈ పని విలువ రూ. 50 లు వుంటుంది. కుంకరపల్లి మండలంలోని సింగాపూర్ గ్రామంలో రూ. 50ల వ్యయంతో ప్రజలు స్థానిక పాఠశాల భవనంపై తాత్కాలిక కప్పు వేశారు.

పంచాయితీరాజ్య డిప్యూటీ కమీషనరు బ్లాకును సందర్శించి బ్లాకుసిబ్బంది సమావేశంలోప్రసంగించారు బ్లాకులోని 10 గ్రామాలలో స్వయం సహాయం ప్రాతిపదికపై చెప్పట్టవలసిన గ్రామ ఉత్పత్తి ప్రణాళికలను గురించి ఆయన తన ప్రసంగంలో వివరించారు. ఈ సభకాన్ని ఇప్పుడు అమలుజరుపుతున్నారు.

చేవెళ్ళ మండలంలోని కండవాడ గ్రామ ప్రజలు రూ. 810ల ఖర్చుతో కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని ప్రారంభించారు. దీని నిర్మాణానికి వారు ప్రభుత్వ సహాయం పొందలేదు.

నూతన మంత్రి మండలికి శాసన సభ్యులకు గవర్నరు విందు

హైదరాబాదు, మార్చి 20

రాష్ట్ర నూతన మంత్రివర్గ సభ్యులకు అసెంబ్లీ సభ్యులకు నేటి సాయంత్రం గవర్నరు దంపతులు విందుచేశారు.

నూతన సభ్యులతోపాటు, మాజీ మంత్రులు అధికార, అనధికార ప్రముఖులు ఈ విందుకు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్ సంజీవరెడ్డి మంత్రులను, శాసన సభ్యులను గవర్నరుకు పరిచయం చేశారు.

రైల్వే వినియోగదార్ల సలహాసంఘ సమావేశం

సికిందరాబాద్, మార్చి 20

సికిందరాబాదు డివిజనల్ రైల్వే వినియోగదార్ల సలహాసంఘ 38 వ సమావేశం నిన్న మొహమ్మదాబాదు బీదర్‌లో జరిగింది.

సమావేశానికి డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రఫిహైదరి అధ్యక్షత వహించారు. వివిధ వాణిజ్యవర్తక సంస్థల ప్రతినిధులు శ్రీమతి రంజి శ్రీయుతులు కె. ఆర్. వందగోపాల్ కె. ఆర్. సిట్టాభిరాం, వి. టి. పరభ్, సత్యనారాయణగుప్త, హరగోవిందదాస్, పి. ఠాకర్, శాంతిలాల్ పరిఖ్, మదన్‌లాల్ గుప్త, డివిజనల్ కమ్యూనియల్ సూపరింటెండెంట్ ఆర్. కె. నరేష్ సమావేశానికి హాజరయ్యారు. సంఘ సభ్యులకు అధ్యక్షుడు స్వాగతంపలుకుతూ, సంఘ కార్యకలాపాలను బలపరుచుటకు సంఘం కార్యకర్తలు సహకారాలిస్తున్నందుకు వారికి కృతజ్ఞత తెలిపారు.

రైల్వే స్టేషన్‌లలో సదుపాయాలను కల్పించడం. వైటింగ్ హాలులు, గూడ్సు షెడ్‌లు నిర్మించడం, నూనెటాంకులను నింపడం, వాటిని మీటర్ గేజ్‌మార్గం గుండా తరలించడం మొదలగు విషయాలను ఈ సమావేశంలో చర్చించారు, స్టేషన్లలోని టీ దుకాణాలు, హోటళ్ళు మొదలగువాటి నాణ్యత నివేదికలను సమీక్షించారు.

శ్రీమతి రంజి వందనసమర్పణచేశారు

హైదరాబాద్, మార్చి 20

ఈ నెల 21 మధ్యాహ్నం రెండు గంటలకు కిషన్ గంజ్ నుంచి ఆరాంఘర్ వరకు హోళీ ఊరేగింపు జరుపుతారు. గజారూఢుడై పండిట్ మంగళదేవ్ తగిలి నాయకత్వం వహిస్తారు.

పాలిటెక్నిక్ హాస్టల్ వార్షికోత్సవం

తిరుపతి, మార్చి 20

శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ హాస్టల్ వార్షికోత్సవానికి డా॥ కె. సి. వరదాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ యస్. హనుమంతరావు, అతిథులకు స్వాగతం యిచ్చారు.

కార్యదర్శి శ్రీ అల్లాబక్సు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)



ఏమైరుకు 'ఏనుగుమార్కు' రిట్రెడింగ్ లక్షణములు కలవు?

నిశితముగా పరీక్షించినగాని కొత్త టైరుకు "ఏనుగు మార్కు" రిట్రెడింగ్ టైరుకు వ్యత్యాసము తెలియదు. ఎందువల్లననగా మా "ఫుల్ సర్కిల్" పద్ధతి, పాత టైర్లకు కొత్తదానివలె చేయును. ఈ విధముగా మీ ధనము ఆదాచేయును.

కండియాలో "ఫుల్ సర్కిల్" టైర్లు రిట్రెడింగ్ పనులలో నిపుణులు.

డెక్కన్ టైర్ రిట్రెడింగ్ కం.

పోస్టుబాక్సు నంబరు. 125

నారాయణగూడ, సికింద్రాబాద్-3.

ఫోన్స్: 72377, 72788 మరియు 74193. గ్రాంమ్ "TYRETREADS"

Ajanta

"ఘరానా" చిత్రానికి 1962 సంవత్సరపు ఫిలిం ఫేర్ అవార్డులు 2 వచ్చాయి.

ఉత్తమ సంగీత దర్శకుడుగా—రవి "ఘరానా" సంగీతానికి
ఉత్తమ గేయరచయితగా—షకీల్ "ఘరానా" పాటలకు
"హుస్నువాలే తేరా జవాబ్‌నహీ"—పాటకు

జెమినీ వారి

ఘరానా

దర్శకుడు: ఎస్ ఎస్ వాసన్
భాషలు: పంజాబ్ గౌరవర్మ

6 వ దిగ్విజయ సంయుక్త వారం

జమరుద్ హైదరాబాదు — 3 ఆటలు: 3-00, 6-15, 9-30.
మినర్వా సికింద్రాబాదు — 2 ఆటలు 6-15 9-30

మహేశ్వరీ అండ్ కో రిలీజ్

10 వ దిగ్విజయ సంయుక్త వారం
జగపతి పిక్చర్స్ వారి

ఆరాధన

నటులు: నాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, రాజశ్రీ, డాక్టర్ శివరామకృష్ణయ్య, రీటా, గుమ్మడి, నాగయ్య

దర్శకత్వం: వి. మధుసూదనరావు — సంగీతం: రాజేశ్వరరావు

కమల్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30

లక్ష్మి: వరంగల్ — శ్రీ ప్రభాత్: నిజామాబాద్
వాణి రిలీజ్

మెసర్స్ అశోక్ ఎంటర్ ప్రైజెస్ సికింద్రాబాద్
మెసర్స్ ప్రకాశ్ పిక్చర్స్, సికింద్రాబాద్
కొత్తగా నిర్మించిన తమ సినిమాథియేటరు

నవరంగ్

ఎయిర్ - కండిషన్డ్
మ్‌బాగ్‌రోడ్ పుట్లీబౌలీ హైదరాబాద్
ఫోన్ నెంబరు 4776

నేడు రాత్రి 9 గంటలకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖామాత్యులు
గౌ. డాక్టరు ఎం. చెన్నారెడ్డిగారిచే
ప్రారంభోత్సవం చేయబడుతుందని ప్రకటించడానికి మిక్కిలి సంతోషిస్తున్నారు.

శ్రీ యస్. ముఖర్జీ
ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు

అత్యుత్తమంగా డిజైను చేయబడి హాయినిగొలిపే ఎయిర్-కండిషన్డ్ సౌకర్యం ఏర్పాట్లు చేయబడినది
డన్‌లపిలో కుషన్లతో పుష్‌బ్యాక్ కుర్చీలు
సరికొత్త మోడల్‌లో చేయబడిన ఫర్నిచరు
సుప్రసిద్ధమైన ఎక్స్. ఎల్. ప్రొజెక్టరు ఆర్. సి. ఎ. సౌండ్ సిస్టమ్

త్వరలో విడుదల
వాసు ఫిల్మ్స్ [మద్రాస్] వారిచే

ఎమ్మా లా

నటీనటులు వైజయంతీమాల, సునీల్‌దత్, ప్రాణ్
దర్శకత్వం జె. శంకర్ — సంగీతం సునీల్ దత్



ఆరోగ్యభవన్ ఆంధ్ర పెస్టివల్ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న చీఫ్ పేట్రన్, పేట్రన్ జట్టుల సభ్యులు ప్రత్యర్థి కేప్టన్లు శ్రీ ఎ. కె. కె నంబియార్, శ్రీ కె. ఆర్. నందగోపాల్‌గార్లను (బ్యాట్లతో ఉన్నవారు) ఈచిత్రంలో చూడవచ్చు

సీతాఫల మండిపై రాష్ట్ర ప్రభుత్వానికి శీతకన్నా?

కరెంటు ఆగిపోయి, నీరు కరువై ప్రజలు నానా అగచాట్లకు లోనవుతున్న దుస్థితి

హైదరాబాద్, మార్చి 20

నగరాలలోని 'తెలుగువారి వాడలలో' సీతాఫల్‌మండి ఒకటి. తెలుగువారిలో ధనవంతులుగా గతించిన వారి పనిపాటలు చేసుకుని సంసార పోషణ చేసుకుంటున్నవారు. సాదా ఉద్యోగులు ఇక్కడ ఎక్కువగా నివసిస్తున్నారు. కాని దురదృష్ట మేమిటంటే ఈ వాడలో వారికి త్రాగడానికి నీరూ చూడడానికి వెలుగూ కరువై పోతున్నది.

ఇటీవల సీతాఫల్ మండిలోనీటిఎద్దడిని గురించి మా పత్రికలో ప్రచురించిన విషయం మా పాఠకులకు విదితమే. ఇది ఇలా ఉండగా నాలుగు రోజులనుంచి విద్యుద్దీపాలు మాటిమాటికీ ఆరిపోవడం జరుగుతున్నది. ప్రతి పది నిమిషాలకు ఒక్కసారి అయినా దీపాలు ఆరిపోతున్నది. నేడు సాయంత్రం 4గంటలనుంచి అసలు కరెంటు పూర్తిగా లేదు. క్వార్టర్లలో పంపింగ్ నీరుకూడా కరువై పోయింది. ఒక్కొక్క కుటుంబానికి నాలుగైదు బిందెల నీళ్లు దొరకడం కూడా గగనమై పోతున్నది.

ఉక్కు పరిశ్రమలో శారీరక శ్రమను తగ్గించే యంత్రాలు

మాస్కో, మార్చి 20

రాబోయే కొద్ది సంవత్సరాలలో సోవియట్ దేశంలో తయారు చేయబడనున్న 160 కొత్త యంత్రాలద్వారా ఉక్కుపరిశ్రమలో శారీరక శ్రమ పూర్తిగా అంతరించ జేయబడుతుంది.

1962-1970 లో పరిశ్రమల్లోమరింత గాయంత్రాలనూ, స్వయం చలనపద్ధతులనూ ప్రవేశపెట్టటానికి వేయబడిన పథకంలో యీ విషయం తెలియజేయబడింది.

కొత్త యంత్రాలద్వారా ఓపెన్ హార్త్ ఫర్నేస్‌ల వద్దా, ఎలక్ట్రిక్ ఫర్నేస్‌ల వద్దా శారీరక శ్రమ తగ్గిపోతుంది.

రోదసీ పరిశోధనలో ఉమ్మడి కృషి

ప్రెసిడెంట్ కెన్నెడీకి ప్రధాని కృశ్చెవ్ సూచనలు

మాస్కో, మార్చి 21

అంతరిక్ష యాత్రలో అమెరికా రష్యాలు పరస్పర సహకారంతో కృషిచేయగల మార్గాలను సోవియట్ ప్రధాని కృశ్చెవ్ అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీకి సూచించినట్టు నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కృశ్చెవ్, తన సూచనలను ఒక లేఖద్వారా ప్రెసిడెంట్ కెన్నెడీకి అందజేశారు.

ఆ లేఖ నేడు ఇక్కడ ప్రచురితమైంది.

చంద్ర, కుజ, శుక్రాది గ్రహాలకు పంపే రాకెట్లు మొదలైన వస్తువుల పరిశీలనా కార్యక్రమాన్ని సంయుక్తంగా జరపాలని సోవియట్ ప్రధాని తనలేఖలో సూచించారు.

ఇంతేకాకుండా ఈక్రింది సూచనలను కూడా శ్రీ కృశ్చెవ్ చేశారు.

1. గ్రహాంతరయాన పరిశోధనలోను గ్రహగోళ పరిశోధనలోను, ఉమ్మడిగా కృషిచేయాలి.

2. కృత్రిమ భూమ్యువగ్రహాల ప్రయోగం ద్వారా ప్రపంచ వ్యాప్త వాతావరణ పరిశీలనకు జరపడం.

3. రోదసిలోని భూమి అయస్కాంత పరిధి పరిశోధనలో కనుగొనబడిన వివరాలను ఒకరికొకరు తెలియజేసుకొనడం

4. రోదసీ వైద్యశాస్త్ర వైజ్ఞానిక కృషిని ఉమ్మడిగా చేయడం.

గ్రామ సహాయక ట్రైనింగు క్యాంపు

వనపర్తి, మార్చి 20

వనపర్తికి తొమ్మిది మైళ్ళ దూరంలో గల కొత్తకోటలో గ్రామ సహాయక ట్రైనింగు క్యాంపు యీ నెల 12-14 వరకూ మూడు రోజులు జరుపబడింది. బ్లాకు అధ్యక్షులు శ్రీ ఎం. జగన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు.

సుమారు యాభై మంది శిక్షణ పొందారు. వ్యవసాయం, పశుపోషణ విషయాలు చేర్చబడినవి. ఈ క్రమశిక్షణ శరగతులను శ్రీ జనార్దనరెడ్డి చక్కగా నడిపారు.

ఇజ్రాయిల్ దళాలపై సిరియన్ దళాల కాల్పులు

టెల్ అవివ్, మార్చి 20

గెలిలీ సముద్రంలో నేడు తిరిగి సిరియాదళాలకు, ఇజ్రాయిల్ దళాలకు మధ్య సంఘర్షణ చెలరేగింది.

సిరియా తీరంలోని దళాలు ఇజ్రాయిల్ పోలీసుగస్తీ బోట్లపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పులలో ఇరువురు ఇజ్రాయిల్ పోలీసులు గాయపడ్డారు.

గోవా బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 20

గోవా, డయ్యూ, డామన్లను కేంద్ర పాలిత ప్రాంతాలుగా రాజ్యాంగ పట్టికలో చేరుస్తూ భారత రాజ్యాంగ పన్నెండవ సవరణను నేడు రాజ్యసభ ఆమోదించింది.

అసహాయులకు వృత్తి శిక్షణ

హైదరాబాదు, మార్చి 20

హైదరాబాదు, నిజామాబాదు జంటనగరాలతో సహా హైదరాబాదుజిల్లాలో నివశిస్తున్న వికలాంగులు, పనిచేయలేని మాజీ సైనికులు కర్కిలోని క్వీన్ మేరీ సాంకేతిక పాఠశాలలో బట్టలు కుట్టడం, వడ్రంగం, అద్దకం మొదలైన వృత్తులలో శిక్షణ పొందగోరేట్లయితే వారు మేజర్ మీజా అలీద్, కార్యదర్శి జిల్లా సైనికులు, సాధికులు సైమానికుల బోర్డు, హైదరాబాదు-4మ వంబ్రదించవచ్చు. వారు తమతో విడుదల పత్రం పి. పి. బి. మొదలైన వాటిని తీసుకురావాలి. నిర్ణయింపబడిన అభ్యర్థులు శిక్షణ సమయంలో నెలవారీ ఆలవెన్సులు ఉచిత ఆహార వసతిసౌకర్యాలుకల్పిస్తారు.

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

100 కిలోగ్రాముల తూకం

మంగళవారం 20-3-1962

సన్నబియ్యం పా:	75-00	90-00
సన్నబియ్యం కొ:	68-00	73-00
ముతక బి:	55-00	58-00
అక్కుల్లు	56-00	60-00
19 నెం. బి.	58-00	61-36
గొట్టె 24 నెం. బి:	70-00	75-00
యం. కె. బి.	70-00	72-00
కుసుమ బి:	60-00	68-00
డి. భో.	66-00	67-00
కె. 12.	62-00	64-00
తెల్ల జొన్నలు	40-00	44-00
చట్టీ "	38-50	39-50
పచ్చ "	36-50	37-50
పసుపు	115-00	118-00
పెసలు	40-00	48-50
పెద్ద కందులు	40-00	43-50
ఎర్ర కందులు	35-00	37-50
మినుములు	60-00	67-00
పెసగలు	42-50	48-50
ఉలవలు	27-00	28-00
తెల్లం	34-00	40-00
మిర్చి	100-00	160-00
చింతపండు	55-00	82-00
ఉల్లిగడ్డ	7-50	9-50
గోధుమలు	55-00	67-00
ఎట్టి గోధుమలు	49-00	52-00
గాట్టి గోధుమలు	58-50	61-00
కుసుమలు	48-00	49-00
నువ్వులు	115-00	135-00
ఆముదాలు	62-00	62-50
పెద్ద ఇలాచి	108-00	104-00
పలుకు	80-00	—
వత్తి గింజలు	33-50	37-50
నూనె 10 కి: గ్రా	18-75	—
పెద్ద కందిపప్పు	58-00	60-00
చిన్న కందిపప్పు	50-00	52-00
పెసర పప్పు	88-00	92-00
పెసర పప్పు	65-00	69-00
శెనగ పప్పు	49-00	54-00
శెనగ పప్పు	58-00	59-00
అంక పప్పు కొ:	42-00	43-00
ధనియాలు కొ:	65-00	71-50
ఇలాచికాయ	68-00	70-00

దెబ్బడి భూమయ్య నారాయణ

పెండి బంగారం నగల వర్తకులు
పిడ్డంబర్ బజార్
ఫోన్ : 5260

తేజా బంగారు	128-50
కిసాన్ మార్కు బిళ్లలు	128-75
పెండి కిలో	228.00
" 10 గ్రాములు	2-26
నవరత్న	95-00

బొంబాయిమార్కెట్

బొంబాయి, మార్చి 19

బులియన్:	
పెండి రెడి	217-55
వాయిదా	216-85
బంగారం రెడి	122-15
వాయిదా	122-50
నవరత్న	97-00
వత్తిరెడి (కంటల్ దర)	
బెంగాల్ దేశీ	229-00 268-00
జధోలేరా	213-00 219-00
జరిల్లా మార్చి	229-00 256-00
విజయాబోంబే	259-00 293-00
నూనెగింజల [వాయిదా]	
ఆముదాలు (మా)	166-50
వేరు పెసగ (మే)	230-50
అవిశె (మా)	26-56
వత్తి గింజలు (ఏ)	101-50
నూనె గింజలు [రెడి]	
వేరు పెసగ పెద్దవి	45-50
" (నిజాం)	46-25
కోరమాండల్	47-75
అవిశె (పెద్దవి)	35-50
" (చిన్నవి)	34-00
ఆముదాలు (మద్రాసు)	33-37
" పెద్దవి)	32-50
వేరు పెసగమానె రెడి	19-20
అవిశెమానె రెడి	16-30
ఆముదం మొదటి	15-20
" రెండవ రకం	14-90
కొబ్బరి మానె	25-00
మిరియాలు	166-00
పాదరసం	2150
కర్పూరం (రెడి)	19-00
లవంగాలు	305-00
జాగిరుక్కు	506-00
సీసం	135-00

ఆకాశవాణి

గురువారం

హైదరాబాద్ - బి

406.4 మీ (740 కిలో సైకిళ్లు)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 కలం-ఇ-షేర్ 7-30 పుస్తక సమీక్ష 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-40 విశేష సంగీతం 8-45 తుమ్రీ చాంద్రా 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - వి

60.12 మీ (4990 కిలో సైకిళ్లు)

ఉ: 6-30 హైదరాబాదు ఎ. వలె 7-45 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలో సైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సైకిళ్లు)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఆర్ స్వామి నాథన్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 ఆర్. స్వామినాథన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత్ సంగీత్ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.



"ఇట్టి కొంటె బాలుని సక్రమంగా పోషించాలంటే, మీకు చక్కని పాలు కావాలి... అవును ఆవిరి పాలు పరిశుభ్రంగానూ, పొగమరగాను వుండుటకు మళ్లీ మళ్లీ బిందు అయినవుతుంది. ఇంకా పరుగు, పనిపైబడినప్పుడు కాపాడుతున్నది. అవి సమృద్ధియైన సురగ అవిరి బిందువు రూపాన శుద్ధపరచబడ్డాయి.

మళ్లీ మళ్లీ పరుగులలో పరిశుభ్రమూ గ్రహణశక్తి, శుద్ధమైన సత్వ శక్తులతో,

మా పాలు పరిశుభ్రంగా పోషించాలంటే, పరిశుభ్రమైన పాలు కావాలి. ఇంకా పరుగు, పనిపైబడినప్పుడు కాపాడుతున్నది. అవి సమృద్ధియైన సురగ అవిరి బిందువు రూపాన శుద్ధపరచబడ్డాయి.

సన్‌లైట్

మీ బట్టలకు వరప్రసాదం!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

అమూల్ పాల ఆహారంలో కలవు
విటమినులు ఎ, బి1, బి2, బి6, సి మరియు డి

పసి పిల్లల అమూల్ పాల ఆహారంలో సమానమైన, ఇనుము, కాల్షియం, మాంసకృతులు, క్రొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలతో పాటు మీ బిడ్డకు అవసరమైన విటమినులన్నియు కలవు. అంతెందుకు — మీ బిడ్డ ఆరోగ్యము, పెరుగుదలకు ఆధునిక ఆహార శాస్త్రం నిర్ణయించే అన్ని ఆహార పదార్థాలు అందు గలవు.

సులభంగా జీర్ణమయ్యే అమూల్ పాల ఆహారంలో కలవు:

విటమిను ఎ — కంటి దృష్టి సరిగా మందులకు, అంటువ్యాధులను నిరోధించుటకు, బిడ్డ పెరుగుదలకు,

విటమినులు సి, బి1, బి2 మరియు బి6 — ఆకలి పుట్టించుటకు ఆరోగ్యమైన చిగుళ్లకు, సహజమైన పెరుగుదలకు, శరీర దారుఢ్యానికి, శీఘ్రమనే వ్యాధిని నివారించుటకు.

విటమిను డి — రికెట్లు అనే పిల్లల వ్యాధిని నివారించుటకు.

కాల్షియం — బలమైన ఎముకలు, ఆరోగ్యవంతమైన పళ్లకు.

ఇనుము — మంచి నెత్తురు పట్టుటకు.

మాంస కృతులు, పిండి, క్రొవ్వు పదార్థాలు — ఇనుము, సత్తువ కలిగించుటకు, బరువును ఎక్కువ చేయుటకు.

నీలము తెలుపు రంగులో ఆకర్షణీయమైన డబ్బాలో 500 గ్రాముల (పౌనుకంటె 10 శాతం ఎక్కువ) నేటి తగలని అమూల్ పాల ఆహారం వుంటుంది. బిడ్డ కాలం బాగా వుండేటట్లు తినిపించేటప్పుడు పరిశుభ్రతలో పాటించవలెను.

సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సూత్రము

మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది

ASP/ABF-7 TEL

...అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం

తయారీదారులు: కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్ సహకారంతో పశుపోషణ పరిశ్రమలు: VOLTAS వల్లభ్ విద్యా నగర్

అమూల్ ఒక్కటే భారత ప్రమాణాల సంస్థచే ఆమోదించబడిన పిల్లల ఆహారం

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Sasti.